www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily

బుధవారం 19, మార్చి 2025 | సంపుటి : 15 సంచిక : 149 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్






## కుంభమేళా ఓ అద్భుతం

**లోక్‌సభలో ప్రధాని మోడీ అభినందనలు**

కుంభమేళా ద్వారా భారత వైభవాన్ని యావత్ ప్రపంచం వీక్షిం చిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు. ఎంతో పరమ పవిత్రంగా ఈ క్రతువు జరిగిన తీరు ప్రపంచాన్ని కూడా అబ్బురపరచిందని అన్నారు.

వివరాలు 2లో

## కాంగ్రెస్‌తోనే బీసీల నయవంచన

- నాటి నుంచి నేటి వరకు
- కాంగ్రెస్ తీరు ఇదే
- బిసి బిల్లుపై కాంగ్రెస్‌ను ఎండగట్టిన కవిత



# ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్

- ఆది నుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ
- దళితులను ముందు వరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే
- ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ.



అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



## పిటిషనర్‌కు కోటి జరిమానా

**హైకోర్ట్‌ను తప్పుదోవ పట్టించినందుకు మండిపాటు**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**
తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన తీర్పు వెల్లడించారు. హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన కేసు ఒకటి హైకోర్టు వద్ద పెండింగ్‌లో ఉంది. అయితే ఆ విషయాన్ని దాచిన పిటిషనర్ మరో బెంచ్ వద్ద కొత్త పిటిషన్ వేసి ఆర్డర్ తీసుకున్నాడు. ఈ విషయం ధర్మాసనం దృష్టికి రావడంతో జస్టిస్ నగేశ్ ఆగ్రహించారు. ఉన్నత న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టించడంపై మండిపడ్డారు. ఓ పిటిషన్ పెండింగ్‌లో ఉండగా మరో బెంచ్ వద్ద రిట్ పిటిషన్ ఎలా వేస్తారంటూ ధ్వజమెత్తారు. ఈ మేరకు పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధించారు. కాగా, ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడే వారికి ఈ తీర్పు ఓ చెంపపెట్టు లాంటిదని పలువురు చర్చించుకుంటున్నారు. మరో వైపు జస్టిస్ నగేశ్ ఇచ్చిన తీర్పు ఇప్పుడు సంచలనంగా మారింది.

## సుధీర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదైంది. హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు ఎల్బీనగర్ పోలీసులు. క్రైమ్ నంబర్ 254/2025, ఎస్సీ/ఎస్టీ యాక్ట్ 1989 కింద కేసు నమోదు చేశారు. కాగా, ఈ వివాదం ప్రోటోకాల్ దగ్గర మొదలైంది. మార్చి 12న మన్సూరాబాద్ డివిజన్‌లో సుధీర్ రెడ్డి పలు డెవలప్‌మెంట్ వర్క్స్‌కు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు మన్సూరాబాద్ బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తిరిగి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే చేసిన అనంతరం అవే పనులకు మళ్లీ కార్పొరేటర్ శంకుస్థాపన చేయడంపై బీఆర్ఎస్ కార్యకర్తలు సీరియస్ అయ్యారు. ఆ పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత అదే డివిజన్‌లో మరోచోట ఇలాగే శంకుస్థాపన చేసేందుకు ప్రయత్నించగా.. బీఆర్ఎస్ నేత జక్కిడి రఘువీర్ రెడ్డి నిరసన తెలిపారు. వాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు.. అబ్దుల్లాపూర్ మెట్ పీఎస్‌కు తరలించారు.

## ప్రధాని మోడీతో ఇళయరాజా భేటీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**
ప్రధాని నరేంద్ర మోదీని ప్రముఖ సంగీత దర్శకుడు,రాజ్యసభ సభ్యుడు ఇళయరాజా మర్యాదపూర్వకంగా కలిశారు. సంబంధిత ఫొటోలను మ్యూజిక్ డైరెక్టర్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. మోదీజీతో ఎప్పటికీ మర్చిపోలేని సమావేశమిది. నా 'సింఫొనీ- వాలియంట్' సహా పలు అంశాలపై చర్చించాం. ఆయన ప్రశంసలు, మద్దతుకు కృతజ్ఞుడిని పేర్కొన్నారు. లండన్‌లో ఇటీవల ఇళయరాజా 'వాలియంట్' పేరిట మ్యూజికల్ ఈవెంట్ నిర్వహించిన సంగతి తెలిసిందే.



## భూములు తాకట్టుపెట్టి వేలకోట్లు అప్పు

- సభా హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌దే
- ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక పారిపోతున్న కాంగ్రెస్
- ఆంధ్రా జలదోపిడీతో నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు నీటి సమస్య
- చిట్‌చాట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు



వార్త 2లో

శాసనసభలో ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు.



## తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

- రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు
- బిజెపి ఎంపి లక్ష్మణ్ వెల్లడి

వార్త 2లో

## కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

- హైడ్రా పేరుతో వసూళ్ల దందా
- పేదల ప్రతాపాలు.. పెద్దలతో ఒప్పందాలు
- మాజీమంత్రి కేటీఆర్

2లో



# కుంభమేళా ఓ అద్భుతం

## లోక్‌సభలో ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కుంభమేళా ద్వారా భారత వైభవాన్ని యావత్ ప్రపంచం వీక్షిం చిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు. ఎంతో పరమ పవిత్రంగా ఈ క్రతువు జరిగిన తీరు ప్రపంచాన్ని కూడా అబ్బురపరచిందని అన్నారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో కుంభమేళా గురించి ప్రస్తావించారు. ప్రయాగరాజ్‌లో కుంభమేళా విజయవంతంగా నిర్వహించడం సమిష్టి కృషికి అసలైన ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. కుంభమేళా విజయవంతం చేసేందుకు ఎందరో తమ వంతు పాత్ర పోషించారు. ఆ కర్మ యోగులందరికీ నా ధన్యవాదాలని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఆలవాలమైన భారత సంస్కృతి కుంభమేళాలో ఆవిష్కృతమైందని ప్రధాని అన్నారు. ప్రపం చవ్యాప్తంగా చెలరేగుతున్న యుద్ధాల కారణంగా దేశాల మధ్య ఎడం పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశం.. భిన్నత్వంలో ఏకత్వమే తన ప్రత్యేకత అని కుంభమేళాతో గొప్పగా చాటుకుందని పేర్కొన్నారు. మహా కుంభమేళాలో యువతరం పెద్ద ఎత్తున పాల్గొనడంపై కూడా ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. సంప్రదాయాలను ఆధ్యాత్మికతను యువత సగర్వంగా అందిపుచ్చుకున్నదని వ్యాఖ్యానించారు. కుంభమేళాలో భారత వైభవాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఈ మహాసంరంభంలో యావత్ దేశం ఉత్సాహంగా పాల్గొంది. భవిష్యత్తు తరాలకు ఈ సంరంభం స్ఫూర్తిగా నిలుస్తుంది. భారత్ శక్తి సామర్థ్యాలను ప్రశ్నించే వారికి కుంభమేళా విజయం తగిన జవాబు ఇచ్చింది. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా 45 రోజుల పాటు యావత్ ప్రపంచం ఆశ్చర్య పోయే రీతిలో జరిగిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26తో ముగిసిన ఈ మహా సంరంభంలో ఏకంగా 66 కోట్ల మంది పాల్గొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో పవిత్రస్నానం ఆచరించి ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఇక ఫిబ్రవరి 5న ప్రధాని మోదీ కూడా స్వయంగా గంగా, యమున, సరస్వతీ నదుల సమాగమమైన త్రివేణీ సంగమంలో పుణ్య స్నానం చేశారు. గంగా నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంభమేళా లో అక్కడక్కడా కొన్ని అపశృతులు చోటు- చేసుకున్నాయి. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో 30 మంది మరణించినట్టు యూపీ ప్రభుత్వం పేర్కొంది.

# కాంగ్రెస్‌తోనే బీసీల నయవంచన

## నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ తీరు ఇదే

## బిసి బిల్లుపై కాంగ్రెస్ ను ఎండగట్టిన కవిత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎమ్మెల్సీ కవిత ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు ఈ దేశంలో అన్యాయం జరిగిందని ఆమె మండిపడ్డారు. కాలేల్కర్ కమిటీ నివేదికను పక్కన పడేసిందే కాంగ్రెస్ పార్టీ, మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ అని కవిత గుర్తు చేశారు. బీపీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరాగాంధీ 10 ఏళ్ల పాటు అమలు చేయలేదన్నారు.. వి.పి సింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారని తెలిపారు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదని పేర్కొన్నారు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారని గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్చిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ వాదించారని తెలిపారు. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం చేయించింది కానీ ఆ నివేదికను ఇప్పటివరకు బయట పెట్టలేదని ప్రశ్నించారు ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడలేదు? అని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. బీసీ వర్గీకరణ కోసం మోదీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదు..? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అసలు ఈ 42 శాతం అన్న లెక్కకు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన వచ్చిందో సమాధానం చెప్పాలి. ఏ కారణం చేత 42 శాతమని నిర్ణయానికి వచ్చారు ఎందుకు చెప్పడం లేదు..? అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసి తమ పోరాటాలతో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషనన్‌ను నియమించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదు..? నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలి అని కవిత డిమాండ్ చేశారు. కులాల వారీగా, గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదు..? బీసీ లెక్కలు తప్పు చెప్పడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అవుతుంది. బిల్లులో కేటగిరీ వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ఎందుకు పెట్టలేదు..? ఏ గ్రూపుకు ఎంత రిజర్వేషన్లు కేటాయిస్తారన్న వివరాలు లేవు. న్యాయపరమైన చిక్కుల్లో ఈ చట్టాలు ఇరుక్కోవద్దన్నది తమ అభిప్రాయం. చిన్న చిన్న విషయాల మీద ఎవరైనా కోర్టుకు వెళ్తే చట్టాలను కొట్టివేసే ప్రమాదం ఉంది. బీసీ సబ్ ప్లాన్ ను ప్రభుత్వ రూపొందించాలి. బీసీలకు ఏటా రూ 20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి గత ఏడాది కేవలం 9200 కోట్లను మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పిస్తే అభివృద్ధిలో దేశం అమెరికాను దాటిపోయేది. మనంతల మనమే 50 శాతం జనాభాను అవకాశాలకు ఇన్ని సంవత్సరాల పాటు దూరం పెట్టడం బాధాకరం. బిసి, ఎస్సీ, ఎస్టి, మహిళలకు అవకాశాలు దక్కితేనే సంపూర్ణ స్వరాజ్యం సాధ్యమవుతుంది. ఎంతోమంది పోరాట వీరులు, త్యాగధనులు ఉన్నటువంటి బీసీ వర్గాలకు అందాల్సిన అవకాశాలు ఇంకా అందలేదు. ఉద్యోగ అవకాశాల్లో జాతీయస్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా 23 శాతం ఎప్పుడు భర్తీ కాలేదు. యూపీఎస్సీలో 27 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఉన్నా కూడా ఎప్పుడూ 8 శాతం అవకాశాలు కూడా దక్కలేదు. బీసీ వర్గాలు ఆర్థిక అసమానతలు కూడా ఎదుర్కొంటున్నారు. దేశంలో 50 శాతం జనాభా ఉన్న బీసీల వద్ద కేవలం 15 శాతం మాత్రమే సంపద ఉంది ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరం ఉంది అని కవిత అన్నారు. భిన్న వృత్తుల సమూహారమైన బీసీ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి. కుల వృత్తుల వారు సంప్రదాయ ఆదాయ వనరులను కోల్పోయారన్నారు. అయినప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి కృషి చేయకపోవడం బాధాకరమని తెలిపారు. బీసీలకు, మహిళలకు రాజ్యాంగ రక్షణ లేకపోవడం వల్ల విస్మరణకు గురవుతున్నారు. ఆర్థిక స్వతంత్రం, అధికారం, ఆత్మగౌరవం కోసం బీసీలంతా పోరాటం చేస్తున్నారన్నారు. అనేక బీసీ కులాలు దుర్భరమైన పరిస్థితులు అనుభవిస్తుండడం ఆందోళనకరమని అన్నారు. సంచార జాతుల వారి పిల్లలకు విద్య విషయంలో ఎంతో ఆవేదన కలుగుతుందని కవిత అన్నారు.

# తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

## రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు

## బిజెపి ఎంపి లక్ష్మణ్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేస్తామని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపడం లేదన్నారు. దేశంలో రైల్వే పనితీరుపై రాజ్యసభలో జరిగిన చర్చలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పాల్గొని, మాట్లాడారు. తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు కేటాయించిందని వెల్లడించారు. 2009 నుంచి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి కేవలం రూ.886 కోట్లు- కేటాయించిందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.40 వేల కోట్ల పనులు ఆన్ గోయింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి తెలంగాణలో 753 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్‌ల నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏడాదికి 17 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ నిర్మాణం జరిగితే, ప్రస్తుతం 68 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతున్నదని వెల్లడించారు. అన్ని రైల్వే లైన్లలో 100 శాతం విద్యుద్దీకరణ పూర్తి చేశామని చెప్పారు. అమృత్ స్టేషన్స్ స్కీం కింద రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరించామని తెలిపారు. బ్రిటీ-ష్

# భూములు తాకట్టుపెట్టి వేలకోట్లు అప్పు

## సభా హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌దే

## ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక పారిపోతున్న కాంగ్రెస్

## ఆంధ్రా జలదోపిడీతో నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు నీటి సమస్య

## చిట్‌చాట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

శాసనసభలో ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అందుకే ఈరోజు కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుందని విమర్శించారు. దీనిపైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్‌చాట్ చేశారు. ఈ ప్రభుత్వం హెచ్‌ఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తున్నారు. టీజీఐఐసీ 10 వేల కోట్లు, హెచ్‌ఎండీఏ ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్‌ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్‌ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు సిద్ధమైంది. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. మా ప్రశ్నలపై సమాధానం చెప్పలేక మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు. ఆంధ్ర జలదోపిడీ కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు. మా హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం అన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్‌ఎండీఏ భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది. మా మూడవ ప్రశ్న "యాసంగి పంటలు ఎండిపోతున్నాయి" అనే అంశంపై మా కేటీఆర్ ప్రశ్న ఉండేది. శాసన సభ వ్యవహారల మంత్రిని అడుగుతున్నా, ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారు? ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసింది. స్పీకర్‌తో నిన్ననే ఫోన్‌లో మాట్లాడాను. హడావుడిగా చేసి క్వశ్చన్ అవర్ లేకుండా చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలా రద్దు చేయడం ఏంటి? క్వశ్చన్ అవర్ మ్యాండేటరీ. జీరో అవర్ పెట్టకపోయినా, కనీసం క్వశ్చన్ అవర్ పెట్టాల్సిందే అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

## హైడ్రా పేరుతో వసూళ్ల దందా

## పేదల ప్రతాపాలు.. పెద్దలతో ఒప్పందాలు

## మాజీమంత్రి కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అక్రమ వసూళ్ల కోసమే కాంగ్రెస్ పార్టీ హైడ్రాను తీసుకొచ్చిందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకుపడ్డారు కేటీఆర్. ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించుకుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొన్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి.. వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు. సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అథం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

### కాంగ్రెస్ పాలనలో రైతన్నలను వెంటాడుతున్న కష్టాలు

కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో.. ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

# ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్

## ఆది నుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ

## దళితులను ముందు వరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే

## ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,**

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ- వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'స్వాతంత్య్రం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిఫార్సుతో పాటు- ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు-కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు-ందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.

# ఆస్తి పన్ను చెల్లించకపోతే దుకాణాలు సీజ్

**మిర్యాలగూడ, మార్చి 18 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఆస్తిపన్ను వసూలుకు వెళ్లి చెల్లించని దుకాణాలను అధికారులు, సిబ్బంది పోలీసు బందోబస్తు మధ్య మంగళవారం సీజ్ చేశారు. పట్టణంలోని



రాజీవ్ చౌక్ వద్ద బి. సైదానాయక్ దుకాణదారుడు సుమారు రు. 2.90లక్షలు రెండు సంవత్సరాలుగా బకాయి ఉండగా రెడ్ నోటీస్ పది రోజుల క్రితం ఇవ్వగా చెల్లించక పోవడంతో తాళలు వేసేందుకు యత్నించగా వాగ్వదానికి దిగారు. చెల్లించక పోవడంతో సీలు వేశారు. అదేవిధంగా సాగర్ రోడ్డులోని టాప్ షాప్ యజమాని రెండు సంవత్సరాలుగా రూ. 2,29,860లు బకాయి ఉండగా సీలు వేశారు. అదేవిధంగా హౌసింగ్ బోర్డు కాలనీలోని దుకాణ సముదాయంలో 6దుకాణాలు రూ. 6,60,465లు బకాయి ఉండగా సీలు వేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.



# బాయ్స్ హైస్కూల్ లో ఘనంగా వీడ్కోలు సమావేశం.....





## విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

## మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్

**కోదాడ అక్షిత ప్రతినిధి**

మంగళవారం బాయ్స్ హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో ఉపాధ్యాయుల సూచనలు పాటించి, జాగ్రత్తగా పరీక్షలు రాసి వంద శాతం ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల మార్గదర్శక సందేశాలు, పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు భావోద్వేగాల ఆవేదనలు, మోడ్రన్ డాన్సులు, సాంప్రదాయక నృత్యాలు, ఫోక్ డాన్సులు, ప్రత్యేకంగా ఏక్ భారత్- శ్రేష్ఠభారత్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ, హర్యానా రాష్ట్రాల సాంప్రదాయక నృత్యాలు, భాష సంభాషణ లు, వంటల ప్రదర్శన విద్యార్థులను ఉపాధ్యాయులను బాగా ఆకట్టుకున్నాయి.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ఆలేరు అక్షిత ప్రతినిధి**



ఆత్మకూర్ మండల కేంద్రము పల్లెపహాడ్ గ్రామంలో గజ్జెల్లి రేణుక తల్లి మల్లపాక ఐలమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. గజ్జెల్లి శంకరయ్య, గజ్జెల్లి ఎల్లయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాలే మల్లేష్ పరామర్శించి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి సుంకరి పరశురాములు , మండల నాయకులు కొత్తపల్లి నరసయ్య, ఆకుల వెంకయ్య, మాజీ వార్డ్ మెంబర్ గజ్జెల్లి పరశురాములు, ఎల్లయ్య, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా కందిమల్ల గోపాల్ రెడ్డి

**- రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేత**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి ముత్తయ్య మృతి చెందగా ఆయన మృతికి చింతిస్తూ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి మృతదేహనికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నవీన్ కుమార్, ఆలకుంట్ల రాజు, ఆవుల పర్వతాలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, సుర్వి బాలరాజు, ఓర్స్ తిరుమలయ్య, సుర్వి అశోక్, ముత్యాల శివ, నోముల వంశీ, చిప్పలపల్లి పరశురాములు, చిప్పలపల్లి కిష్టయ్య, చిప్పలపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ ను మర్యాపూర్వకంగా కలసిన ఏసీబీ అధికారులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ను ఉమ్మడి వరంగల్ జిల్లా ఏసీబీ అధికారులు డిఎస్పీ సాంబయ్య, ఇన్స్పెక్టర్లు ఎస్.రాజు, ఎల్.రాజు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పోలీస్ కమిషనర్ పలు విషయాలపై ఏసీబీ అధికారులతో ముచ్చటించారు.

# కారల్ మార్క్స్ నగర్ గ్రామ గుడిసె వాసులకు పట్టాలివ్వాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రజా సమస్యలపై సీపీఎం క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. కార్లల్ మార్క్స్ నగర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని సీపీఎం కాశీబుగ్గ కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ బృందం ప్రభుత్వాన్ని కోరింది. మంగళవారం కాశీబుగ్గ కేంద్రంలోని 14వ డివిజన్ ఏనుమాముల ప్రాంతంలోని రెడ్డిపాలెం నందు కారల్ మార్క్స్ నగర్ ఏరియాలో డబుల్ బెడ్రూం పరిసరాల్లో ప్రజల సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. డ్రైయినేజీ లేకపోవడంతో మురుగునీరు పారుతోందన్నారు. విద్యుత్ సరఫరా కోసం వైరు లేక అస్తవ్యస్తంగా ఉందన్నారు. సర్వేలో భాగంగా బషీర్ మాట్లాడుతూ కారల్ మార్క్స్ నగర్ గుడిసె వాసులు గత 20 ఏండ్ల నుండి స్థానికంగా నివాసం ఉంటున్నారు కానీ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇప్పటివరకు వారికి ఇంటి పట్టాలు ఇవ్వలేదు ఇప్పటికైనా ఆ గుడిసె వాసులకు పట్టాలి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. 150 మంది లబ్ధిదారులు డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారుఈ కార్యక్రమంలో సుక్క జాని,ఏసు, అశోక్, సునీత, శీలత,అనిత కార్యకర్తలు గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సామాగ్రి పంపిణీ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మంజిల్లా తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అపరమేధావి డా. గుగ్గిళ్ల దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు,విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తి హాజరై విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్ రావు ఉపాధ్యాయులు దేవేందర్ ఇతర ఉపాధ్యాయులు అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూర సైదారావు గౌడ్ ఓంప్రకాష్ పసుమర్తి సీతారాములు ఉపాధ్యాయులు రవితేజ బచ్చోడు మాజీ ఎంపీటీసీ వెన్నెబోయిన రమేష్ యాదవ్ వసుమర్తి గురునాథం మాతంగి రత్నం బచ్చోడు మాజీ వార్డ్ నెంబర్ గంధం నాగరాజు గౌడ్ సురేష్ పాల్గొన్నారు.

# మైనర్ బాలికను అపహరించి వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న ముఠా అరెస్టు






**వరంగల్, అక్షిత బ్యూరో:**

నగరంలోని ఓ మైనర్ బాలికను అపహరించి అత్యాచారానికి పాల్పడిన అనంతరం వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠా అరెస్టు. ఇందులో ఒక మైనర్ బాలికతో సహా ఒక మహిళ, నలుగురు వ్యక్తులను మీల్స్కాలనీ పోలీసులు మంగళవారం అరెస్టు చేసారు. వీరి నుండి పోలీసులు ఒక కిలో ఎనిమిది వందల గ్రాముల గంజాయితో పాటు ఒక కారు, 75వేల రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లతో పాటు ప్రధాన నిందితురాలి ఇంటి వద్ద భారీ స్థాయిలో కండోమ్ ప్యాకేట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలను:**

ముస్కు లత, ల్యాదేళ్ళ గ్రామం, దామెర మండలం, వరంగల్ జిల్లా, మైనర్ బాలిక, వరంగల్ శంభుని పేటకు చెందిన అబ్దుల్ అఫ్నాన్, షేక్సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్ ఆలియాస్ వదూద్ లను పోలీసులు అరెస్టు చేసారు.

ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ 11వ తేదిన మైనర్ బాలిక కనిపించడం లేదని వచ్చిన ఫిర్యాదుపై మీల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి సదరు బాలికను ములుగు క్రాస్ రోడ్డు వద్ద గుర్తించి బాలికనకు పోలీసుల సంరక్షణలో తీసుకోని విచారించగా తనను కొంత మంది వ్యక్తులు అపహరించి,గంజాయి త్రాగించిన అనంతరం అత్యాచారానికి పాల్పడినట్లుగా సదరు బాలిక పోలీసులకు వెల్లడిరచడంతో అప్రమత్తమైన పోలీసులు పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు సెంట్రల్ డిసిపి షేక్ సలీమా పర్యవేక్షణలో వరంగల్ ఏసిపి అధ్వర్యంలో మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసిన నిందితులను పట్టుకొని విచారించగా. ఈ వ్యవహరంలో ప్రధాన నిందితురాల్కైన ముస్కు లత, ల్యాదేళ్ళ గ్రామంలో వ్యభిచార వృత్తిని కొనసాగిస్తూ, తల్లిదండ్రులు మరణించడంతో మరో మైనర్ నిందితురాలికి తన ఇంటిలోనే ఆశ్రయం కల్పించింది. ప్రధాన నిందితురాలు వ్యభిచార వృత్తి కొనసాగిస్తుండంతో తన వృత్తిలో అవసరమైన కొత్త మహిళలు లేదా బాలికలను తీసుకొచ్చి ఈ వ్యభిచారం నిర్వహించడం ద్వారా పెద్ద మొత్తం డబ్బు వస్తాయని దానిలో నీకు కొంత డబ్బు ఇస్తానని మైనర్ నిందితురాలకి తెలపడంతో, దీనికి సిద్దపడిన మైనర్ నిందితురాలు తన స్నేహితరాలితో పరిచయమయి బాధిత బాలికను లక్ష్యంగా చేసుకొని మైనర్ నిందితురాలు ఇంస్టాగ్రాం ద్వారా బాధిత బాలికతో పరిచయం పెంచుకోవడమే కాకుండా బాలిక స్కూల్ వెళ్ళే సమయంలో నిందితురాలు బాధిత బాలికను కలవడంత పాటు కొన్ని మైనర్ నిందితురాలి ప్రియుడ్కైన నిందితుడు అబ్దుల్ అఫ్నాన్తో కలిసి బాలికను తీసుకవెళ్ళి మద్యం, గంజాయిని త్రాగటం అలవాటు చేసారు. నిందితురాలిపై మరింత నమ్మకం కలిగేందుకు బాలికకు షాపింగ్ మాల్స్కు తీసుకవెళ్ళి బట్టలను ఇప్పించడంతో వీరిపై నమ్మకం కలగడంతో సదరు బాధిత బాలిక వీరిని నమ్మి ఈ నెల 11వ తేదిన మైనర్ బాలికను నిందితురాలు తన ప్రియుడుతో మరో ఇద్దరు నిందితుల్కైన షేక్సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్లతో కలిసి కారులో బయలుదేరి గంజాయి విక్రయాలు చేసే మీర్జా ఫైజ్ బేగ్ వద్ద గంజాయిని కొనుగొలు చేసి నర్సంపేట శివారు ప్రాంతంలో నిందితుల్లో ఒకడ్కైన షేక్సైలాని బాబాకు చెందిన ఓ పురాతన ఇంటిలో బాధిత బాలికను తీసుకవెళ్ళి గంజాయి త్రాగించి షేక్ సైలాని బాబా బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాలికను నువ్వు రేపటి నుండి మేము చెప్పినట్లుగా వినాలి లేకుంటే నువ్వు గంజాయి త్రాగుతుండగా, అత్యాచారం చేసేది సెల్ఫోన్లో చిత్రికరించామని (వాస్తవంగా వీడియా తీయలేదు). ఈ వీడియోను బయట పెడటామని బెదిరించి సదరు మైనర్ బాలికను ములుగు క్రాస్ రోడ్డు వదిలి అక్కడి నుండి పారిపోయారని నిందితులు పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా,వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మీల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ వెంకటరత్నం,ఎస్.ఐలు శ్రీకాంత్, సురేష్లతో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగుల ఉపాధికి గొప్ప వరం

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని మేడి రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు.



ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరొసారి నిరూపితమైందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం సోమవారం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు, కాస్ట్ మరియు ఇన్కమ్ సర్టిఫికెట్ లు జత చెసి ఏప్రిల్ 5 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 6 నుండి మే 31 వరకు అప్లికేషన్ల వెరిఫికేషన్ చేసి అర్హులకు తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 రోజున మంజూరు పత్రాలను ప్రభుత్వం అందజేస్తుంది అన్నారు నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉపాధి పొదలని కోరారు.

# సీఐ శివశంకర్ ను ఘనంగా సన్మానించిన ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు

**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ పట్టణ నూతన సీఐ శివశంకర్ ను శ్రీరంగాపురం ఆంజనేయస్వామి దేవాలయ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. మంగళవారం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పట్టణ సీఐ శివశంకర్ ను ఆలయ పాలకవర్గ సభ్యులు పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవ అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు, ఆలయ కమిటీ చైర్మన్ కుర్రి గోపులు మాట్లాడుతూ.. కోదాడలో శాంతిభద్రతల రక్షణ తోడ్పాటు అందిస్తామన్నారు పట్టణంలో శాంతియుత వాతావరణంలో ప్రజల జీవన ప్రమాణాలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో అభివృద్ధి పథంలో సాగాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ శివశంకర్ మాట్లాడుతూ. పట్టణంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, ప్రమాద రహిత పట్టణంగా కోదాడని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తుల సంచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వంగవీటి శ్రీనివాస్, వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, పెదనాటి నరసింహారావు, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, వేమూరు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మ దిన వేడుకలలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ కి చెందిన దాసరి అమర్ నాథ్ జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి మియాపూర్ లోని అర్.బి.ఆర్ అపార్ట్మెంట్స్ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ హాజరై కేక్ కట్ చేయించి ఆయనకు శాలువా కప్పి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రెటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, కడుకుంట్ల రాంబాబు, కొండ అశోక్ గౌడ్, ఎస్.రాజు రెడ్డి, రాకేష్, ఓంకార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# పెట్టుబడిదారీ వ్యవస్థకు ట్రంప్ చికిత్స!

## సంపాదకీయం...

**ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టాక, అమెరికా నాయకత్వంలో నడుస్తున్న ప్రపంచ పెట్టుబడిదారీ విధానం మొత్తంగా వ్యవస్థీకృత మార్పులకు లోనవుతోంది. దీనికి చోదకశక్తి అంతర్గతంగానే పని చేస్తోంది. గతంలో రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు 'మహా మాంద్యం' ఏర్పడినప్పుడు 'న్యూ డీల్'ను ప్రకటించారు. 1970 దశకంలో ద్రవ్యోల్బణం అదుపు తప్పినప్పుడు నయా ఉదారవాద విధానాలను ప్రకటించారు. ఇప్పుడు మళ్ళీ పెట్టుబడిదారీ వ్యవస్థ మరో తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. దానికి స్పందనగా ట్రంప్ నాయకత్వంలో ఈ మార్పులు జరుగుతున్నాయి.ఆర్థిక రంగంలో ట్రంప్ ప్రభుత్వం ప్రధానంగా ప్రవేశ పెడుతున్న మార్పులు అయిదు విధాలుగా ఉన్నాయి. వాటిలో మొదటిది: అధిక దిగుమతి సుంకాలను విధించడం. బైటకు తరలిపోయిన పరిశ్రమలను తిరిగి అమెరికాకు రప్పించడానికి, తద్వారా అక్కడ ఉత్పత్తిని, ఉపాధి అవకాశాలను పెంచడానికి ఈ సుంకాల పెంపు చేపట్టినట్టు చెప్పి సమర్థించుకుంటున్నారు.**




దేశ భద్రతకు సైతం ఈ విధానం అవసరం అంటూ చెప్తున్నారు. అయితే, ఈ విషయంలో లోతుగా, ముందుచూపుతో వ్యవహరిస్తున్నట్టు తోచదు. ఈ విధానం అమలు విషయంలో ఊగిసలాటలు కూడా కనిపిస్తున్నాయి. చౌకగా కార్మికుల శ్రమను కొల్లగొట్టగల దేశాలకు తరలిపోయిన సరుకుల ఉత్పత్తి పరిశ్రమలు ఏ మేరకు వెనక్కి వస్తాయన్నది ప్రశ్నార్థకమే.కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం దిగుమతి సుంకం విధించారు. తర్వాత వెనక్కి తగ్గారు. కొంత జాగు తర్వాత తిరిగి సుంకం విధించారు. చైనాపై విధించే సుంకాలను పెంచారు. కార్లు, ఇతర వాహనాలు, స్టీల్, అల్యూమినియం తదితర ఉత్పత్తుల మీద కూడా సుంకాలను ప్రకటించారు. దానికి ప్రతిస్పందనగా అమెరికాతో వాణిజ్యం నడిపే దేశాలు కూడా అమెరికా దిగుమతులపై సుంకాలను ప్రకటిస్తున్నాయి.రెండవ మార్పు: బడా పెట్టుబడిదారులు అమెరికన్ రాజ్య వ్యవస్థను స్వాధీనం చేసుకోవడం. ఇంతవరకూ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ కమిషన్, ఫెడరల్ ట్రేడ్ కమిషన్ వంటి నియంత్రణ సంస్థలు స్వతంత్ర సంస్థలుగా ఉన్నాయి. గతంలో ఎస్ఇసి క్రిప్టో కరెన్సీ లావాదేవీలకు పగ్గాలు వేయడానికి ప్రయత్నించింది. అమెజాన్, మెటా వంటి గుత్త సోషల్ మీడియా ప్లాట్‌ఫాం సంస్థలను అదుపు చేయడానికి ఎఫ్‌టిసి ప్రయత్నించింది. ఇప్పుడు ఈ స్వతంత్ర సంస్థలను అమెరికన్ అధ్యక్షుడి శ్వేతసౌధానికి జవాబుదారీగా వ్యవహరించేలా వాటి ప్రతిపత్తిని మార్చివేశారు. బడా పెట్టుబడులు యథేచ్ఛగా దోచుకోడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడు అమెరికా లోని అగ్రశ్రేణి బడా వ్యాపారవేత్తలందరూ ట్రంప్ వెనుక మోహరించి వున్నారు. ట్రంప్ కు చెందిన విధాన రూపకల్పన వేదికలలో సైతం వారు ప్రవేశించారు. వారందరిలోకీ చెప్పుకోదగ్గవాడు ఎలన్ మస్క్. ఎక్స్ అనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కు, టెస్లా అనే వాహన తయారీ సంస్థకు అతడు అధిపతి. ఇప్పుడు ఎలన్ మస్క్ నేతృత్వంలో ప్రభుత్వ సామర్థ్యాన్ని పెంచే ఒక శాఖను ఏర్పరిచాడు ట్రంప్. అదే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ. దీనికి 50 బిలియన్ల డాలర్లు కేటాయించాడు. ప్రభుత్వానికి చెందిన ఏ విభాగమైనా ఈ డిఒజిఇ కి జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు.మూడవ మార్పు: అమెరికాతో వాణిజ్య పరంగా, దౌత్య పరంగా సంబంధాలు నెరపే దేశాల నుండి తమకు కావలసిన వ్యూహాత్మకమైన భూభాగాలను, సహజ వనరులను, ఇతర సదుపాయాలను ట్రంప్ డిమాండ్ చేస్తున్నాడు. గ్రీన్‌లాండ్, పనామా కాలువ, గాజా భూభాగం తనకే స్వంతం అని ప్రకటించాడు. అదే సమయంలో ఆ యా మిత్ర దేశాలకు అందిస్తూ వచ్చిన ఆర్థిక, సైనిక సహాయాలకు కోత పెడుతున్నాడు.నాలుగవది: ఉక్రెయిన్‌లో గాని, గ్రీన్‌లాండ్‌లో గాని, ఇతర దేశాలలో గాని ఉన్న కీలకమైన ఖనిజాలను తమకు కేటాయించాలని బెదిరిస్తున్నాడు. తర్వాత అవసరమైతే బలప్రయోగానికి కూడా వెనుకాడేలా లేడు.ఐదవది: ప్రపంచ రాజకీయాలన్నీ అమెరికా చుట్టూ మాత్రమే తిరిగేలా చేయడానికి రష్యాతో మళ్ళీ సత్సంబంధాలను నెలకొల్పుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. యూరప్ దేశాలతో సంబంధాలలో కూడా మార్పులు చేస్తున్నాడు. రష్యాతో సంబంధాలు మెరుగుపడితే ఆ దేశంలో లభించే ముడిసరుకులను అమెరికా పొందగలుగుతుంది. అమెరికాతో యూరప్ దేశాలు వ్యాపార సంబంధాలను కొనసాగిస్తాయి కాని వాటి రక్షణ బాధ్యత నుండి అమెరికా వైదొలగుతుంది. ఇదీ ట్రంప్ విధానం.

### ట్రంప్ ఎత్తుగడల లక్ష్యం ఏమిటి?

ట్రంప్‌ను పెద్ద మెజారిటీతో గెలిపించిన శ్వేత కార్మికులకు ఏదో ఒరగబోతోందన్న అభిప్రాయాన్ని కలిగించడం. అమెరికాకు మళ్ళీ పరిశ్రమలు తిరిగి వచ్చేస్తే వాటిలో తమకు ఉపాధి లభిస్తుందన్న ఆశలు వారిలో కలిగించడం. ముఖ్యంగా అత్యంత సంపన్నుల ప్రయోజనాల కన్నా ట్రంప్ తమ ప్రయోజనాలను కాపాడేందుకే అధిక ప్రాధాన్యతనిస్తున్నాడన్న భ్రమలు వారిలో కలిగించడం ఒక లక్ష్యం.బలహీనపడుతున్న అమెరికన్ ఆధిపత్యాన్ని తిరిగి బలంగా నెలకొల్పాలన్నది మరో లక్ష్యం.అయితే ఈ లక్ష్యాలు ఏమేరకు నెరవేరతాయి?1970 దశకం తర్వాత అమలు చేసిన నయా ఉదారవాద విధానాలు ద్రవ్య పెట్టుబడిపై నియంత్రణలను ఎత్తివేశాయి. రుణాల మీద ఆధారపడిన ఆర్థిక వృద్ధి వైపు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పాత్ర మారిపోయింది. అట్టడుగు తరగతుల సంక్షేమం కోసం నిలబడి, అందుకోసం సంపన్నులను నియంత్రించే విధానాలకు బదులు దానికి రివర్స్‌గా దిగువ తరగతుల నుండి సంపదను కొల్లగొట్టి సంపన్నుల వద్ద సంపద మరింతగా కేంద్రీకరించబడేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది.అయితే ఈ విధంగా సంపదను నిరవధికంగా కేంద్రీకరించడం అనేది ఎంతోకాలం పాటు కొనసాగించడం అసాధ్యం. ఈ విషయాన్ని 2008లో బద్దలైన సంక్షోభం తేటతెల్లం చేసింది. 1960 దశకం నుండి రెండు దశాబ్దాలపాటు పెట్టుబడిదారీ విధానానికి 'స్వర్ణయుగం' నడిచింది. ఆర్థిక వృద్ధి, కనీస స్థాయిలో ద్రవ్యోల్బణం, ఎక్కువ మోతాదులో ఉపాధి కల్పన, సంక్షేమ రాజ్యం అన్నీ ఆ కాలంలో సాధ్యపడ్డాయి. కాని నయా ఉదారవాద విధానాల అమలు ఫలితంగా అవన్నీ అదృశ్యమయ్యాయి. అందుచేత పెట్టుబడిదారీ దోపిడీ విధానాలను సమర్థించుకోవడం రాజకీయంగా పాత పద్ధతులలో సాధ్యపడడం లేదు.'అమెరికాను మళ్ళీ గొప్ప దేశంగా చేద్దాం' (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) అని ట్రంప్ ఇచ్చిన నినాదం అతగాడి వెనుక ఉన్న అమెరికన్ పెట్టుబడిదారుల కోసమే. తక్కిన వారందరినీ, తన మిత్ర దేశాలతో సహా బలిచేసి, అమెరికాను మాత్రమే అగ్రస్థానంలో నిలపాలన్నదే ఆ నినాదం లక్ష్యం. అందుకోసమే ట్రంప్, అతని సహచరులు అమెరికన్ రాజ్య వ్యవస్థను చేజిక్కించుకుని అతి కొద్దిగా ఉన్న 'సూపర్ రిచ'కి మరింత సంపదను కట్టబెట్టే పనిలో ఉన్నారు.తక్కిన ప్రపంచం నుండి వనరులను చేజిక్కించుకుని తద్వారా అతి కొద్దిమంది సూపర్ రిచ్ వద్ద సంపదలను మరింతగా కేంద్రీకరించి, ఈ క్రమంలో అమెరికాలో ఉన్న కార్మిక వర్గానికి కొంత వరకూ విదిలిస్తే సరిపోతుందన్న దృష్టితో వాళ్ళు ఉన్నారు.ఈ పరిస్థితి సామ్రాజ్యవాద దేశాల మధ్య నెలకొన్న సంబంధాలలో మార్పుకు దారితీస్తోంది.

## ఆశా వర్కర్లు సమస్యలు పరిష్కరించాలి..

**కనీస వేతనాలు చెల్లించాలంటూ ఆశావర్కర్లు ఆందోళన..**

**మండల తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత..**



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కనీస వేతనాలు చెల్లించాలంటు ఆశావర్కర్లు ఆందోళన బాట చేపట్టారు,రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా మంగళవా రం.. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ గండి మైసమ్మ రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన ఆశా వర్కర్లు తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతీన్ కు వినతిపత్రం సమర్పించారు,ఈ సందర్భంగా వారు మాటాడుతూ నెలకు 9,750రూపాయలు మాత్రమే వేతనాలు చెల్లిస్తూ అదనపు పని భారం పెంచడం ఎంతవరకు సమంజసం అన్నారు,చాలీ చాలని జీతాలతో బతుకులు ఈడుస్తున్నామని,కనీస వేతనాలు 18 వేల రూపాయలు చెల్లించాలని ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని,పని భారాన్ని బట్టి అదనపు జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకత్వం మండల డివిజన్ల వారీగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## గ్రంథాలయాల అభివృద్ధికి కమిటీలు కృషి చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో గ్రంథాలయ పర్సన్ ఇంచార్జ్ అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ జిల్లా కమిటీ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ కమిటీ తీర్మానంలో 2025-2026 సంవత్సరానికి బడ్జెట్ అంచనాలను ఆమోదం పై తీర్మానం జరిగింది. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ గ్రంథాలయ పర్సన్ ఇంచార్జ్ జి.సంధ్య రాణి మాట్లాడుతూ జిల్లాలోని 16 గ్రంథాలయాల అభివృద్ధి అవి పని చేస్తున్న తీరు కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ సర్వ సభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు జిల్లా జిల్లా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎల్,ఆర్,ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోజిల్లాస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 41422 దరఖాస్తులు రాగా అందులో 14,899 క్రమబద్ధీకరణకు మంజూరు చేయడం జరిగిందని, ఫీజు చెల్లించిన 665 మందికి క్రమబద్ధీకరణ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.ఎల్ ఆర్ ఎస్ కొరకు 26 ఆగస్టు 2020 కు ముందు దరకాస్తూ చేసుకొన్న వారు



ప్రభుత్వం కల్పించిన సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మార్చి 31లోగా 25 శాతం రిబెట్ తో ఫీజులు చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు.అవసరమైన చోట అదనపు లాగిన్ల ద్వారా అధికారులు సమన్వయంతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిపిఓ కల్పన, నర్సంపేట , వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్లు ,పట్టణ ప్రణాళిక, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల గురించి అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు సోమయ్య కృతజ్ఞతలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారుల గురించి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తావించారు.తెలంగాణ రాష్ట్ర సాధనకోసం1969 లో 369 మంది ప్రాణాలు కోల్పోయారు.మలిదశ ఉద్యమంలో లాఠిలకి తూటలకు 12 వందల మంది ఆత్మ బలిదానం చేసుకున్నారు.వేలాదిమంది పోలీస్ స్టేషన్ కు వెళ్ళినారు వాళ్ళందరూ గత ప్రభుత్వంలో మా బ్రతుకులు బాగుపడతాయని ఆశించారు.కానీ వారికీ ఎలాంటి సహాయం అందలేదు. ఇది చాలా అన్యాయమని స్పీకర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఇకనైనా కొత్త ప్రభుత్వానికి ఇంటిలిజన్సీ డిపార్మెంట్ ద్వారా ఉద్యమకారుల దగ్గర ఉన్న ఆధారాల ద్వారా అసలు సిసలైన ఉద్యమ కారులను గుర్తించి మరియు అమర వీరుల తల్లిదండ్రులకు తెలంగాణ ఫలాలు అందించాలని గౌరవ స్పీకర్ ని కోరారు.తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న కూనంనేని సాంబశివరావు కి ఉద్యమకారులు పడ్డ బాధలు కష్టాలు తెలుసు కాబట్టి శాసన సభలో ఉద్యమకారుల తరుపున ఫైట్ చేస్తున్న ఏమ్మెల్యే సాంబశివరావు కి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య గుంటి పుల్లయ్య రాములు రామారావు ముత్తయ్య సింగ్ వెంకన్న నరసింహా ఫకృద్దీన్ సత్యం పాపయ్య పద్మ విజయ్ వెంకటేశ్వర్లు బిజ్జయ్య సలీం రాజేష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ఐపీఎల్ మ్యాచ్ వీక్షకులకు బంపర్ బొనాంజా

## వీక్షకులకు ఉచిత మెట్రో రైలు రవాణా

## చెన్నై మెట్రో శాఖ కీలక నిర్ణయం

**అక్షిత ప్రతినిధి :**

క్రికెట్ ప్రపంచంలో ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభానికి సిద్ధమైంది. కొన్ని గంటల్లో ఈ మహా క్రీడా సంగ్రామం ప్రారంభం కానుండగా.. మ్యాచ్ వీక్షించే అభిమానులకు బంపర్ బొనాంజా తగిలింది. క్రికెట్ ప్రియులు అతికష్టంగా సంపాదించిన ఐపీఎల్ మ్యాచ్‌కు సంబంధించి చెన్నై మెట్రో శాఖ బంపర్ ఆఫర్ ప్రకటించింది. మ్యాచ్ చూసే ప్రజలందరికీ ఉచిత మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు శుభవార్త వెల్లడించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి ప్రేక్షకుడికి ఉచితంగా మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.తమిళనాడు తరఫున ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. విజిల్ పోడు అంటూ ఎల్లో ఆర్మీ ఐపీఎల్‌లో రచ్చ చేస్తోంది. ఎల్లో ఆర్మీకి తమిళనాడు వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. మరి అలాంటి చెన్నై సూపర్ కింగ్స్ తమపై ఆదరభిమానులు చూపిస్తున్న ప్రేక్షకులకు అదిరిపోయే కానుక అందించింది. మ్యాచ్‌లకు వచ్చే ప్రతి ప్రేక్షకుడికి ఉచిత మెట్రో రైలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఐపీఎల్ సీజన్‌లో ప్రయాణికులందరికీ చెన్నైలో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తూ మెట్రో సంస్థ ప్రకటించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి వీక్షకుడికి చెన్నై సూపర్ కింగ్స్‌తో చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకుంది. ఐపీఎల్‌లో జరిగే ప్రతి మ్యాచ్ కు వెళ్లే ప్రేక్షకుడికి ఉచిత ప్రయాణం అందించనున్నట్లు ఒప్పందం కుదుర్చుకున్నారు. మెట్రో స్టేషన్ నుంచి గవర్నర్‌మెంట్ ఎస్టేట్ వరకూ రాను పోను మెట్రో రైలు సేవలు క్రికెట్ వీక్షకులు ఉచితంగా వినియోగించుకోవచ్చు.

# ధోనీ చాలా ఫిట్‌గా కనిపిస్తున్నాడు

## బౌలర్లందరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడు

## ధోని కంటే గొప్పోడిని నేను చూడలేదు

## ధోనీపై హర్భజన్ ప్రశంసల వర్షం

**అక్షిత ప్రతినిధి :**

టీమ్ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్?కు గుడ్?బై చెప్పినా ఐపీఎల్‌లో మాత్రం కొనసాగుతున్నాడు. 43 ఏళ్ల వయసులోనూ అద్భుతమైన ఫిట్?నెస్?తో ఐపీఎల్?లో ఫ్యాన్స్?ను అలరిస్తున్నాడు. మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025 సీజన్ కోసం మహీ ఫిబ్రవరిలోనే చెన్నైకి చేరుకొని రెగ్యులర్?గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. అయితే ఇటీవలే టీమ్?ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, ధోనీ ఓ వివాహ వేడుకలో కలుసుకున్నారు. ఈ క్రమంలో ధోనీతో జరిగిన సంభాషణ గురించి భజ్జీ తెలిపాడు. తాను ఇటీవలే ధోనీని ఓ ఫ్రెండ్ కుమార్తె వివాహ వేడుకలో కలిశానని హర్భజన్ సింగ్ వెల్లడించాడు. అప్పుడు ధోనీ చాలా ఫిట్‌గా, దృఢంగా కనిపించాడని చెప్పాడు. "ఈ వయసులో ఏం చేస్తున్నావు (ఫిట్‌నెస్‌ను ఉద్దేశించి), కష్టమే కదా' అని అన్నాను. 'అవును ఈ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం కష్టమే. కానీ, నేను చేయాలనుకుంటున్నది ఇదే. నేను దానిలో ఆనందాన్ని పొందుతాను. ఫిట్‌గా ఉంటూ ఆటను కొనసాగించాలనుకుంటున్నా" అని ధోనీ బదులిచ్చినట్లు హర్భజన్ సింగ్? చెప్పాడు.ఏడాది పొడవునా ఎలాంటి క్రికెట్ ఆడకుండా ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం అనేది చాలా కష్టమేనని భజ్జీ వ్యాఖ్యానించాడు. కానీ, అది ఎలా సాధ్యమో ధోనీ చేసి



చూపిస్తున్నాడని కొనియాడాడు. దోనీ ఇతరుల కంటే మెరుగ్గా ఏదో చేస్తున్నాడని, నామమాత్రంగా జట్టులో కొనసాగడం లేదన్నాడు. తన బ్యాటింగ్‌తో ధోనీ బౌలర్లందరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడని పేర్కొన్నాడు. "ఒకట్రెండు నెలలుగా ధోనీ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఎన్ని ఎక్కువ బంతులు ఆడితే ఆ స్థాయిలో సిక్సర్లు వస్తాయి. ధోనీ చెన్నైలో ప్రతిరోజూ 2-3 గంటలు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇంత వయసులో కూడా గ్రౌండ్‌కి మొదటగా వచ్చి అందరికంటే ఆఖరిగా వెళ్లే వ్యక్తి ప్లేయర్ దోనీనే. అదే ధోనీకి, ఇతర క్రికెటర్లకు ఉన్న తేడా. వికెట్ కీపింగ్‌లోనూ ధోనీని మించినవారిని నేను చూడలేదు. "

అని ధోనీపై హర్భజన్ ప్రశంసలు కురిపించాడు.కాగా, ఐపీఎల్ 18వ ఎడిషన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు ప్రాక్టీస్ ను ముమ్మరంగా చేశాయి. ఈ సీజన్‌లో సీఎస్కే తన తొలి మ్యాచ్ ముంబయి ఇండియన్స్‌తో తరపడనుంది. మార్చి 23న చెపాక్‌లో ఈ మ్యాచ్ జరగనుంది.





# గుదిబండగా కార్పొరేట్లు..!

## పదేళ్లలో బ్యాంకులకు రూ.16.35లక్షల కోట్ల మొండి బకాయిలు..!

## గత పదేండ్లలో బ్యాంకులు రైటాఫ్ చేసిన మొండి బకాయిలు

## పార్లమెంట్‌లో ప్రకటించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**


: బ్యాంకులకు కుచ్చుటోపీలు పెడుతున్న కేటుగాళ్లు.. గుదిబండలుగా మారుతున్న కార్పొరేట్లు.. అధికారులతో కలిసి వందలు, వేల కోట్లను మోసం చేస్తున్న ఘరానా మోసగాళ్ల ఆగడాలు ఎంతకీ తగ్గడం లేదు. గడిచిన 10 ఆర్థిక సంవత్సరాల్లో దేశంలోని బ్యాంకులు దాదాపు రూ.16.35 లక్షల కోట్ల విలువైన మొండి బకాయిల (ఎన్‌పీఏ లేదా నిరర్థక ఆస్తులు)ను రైటాఫ్ చేశాయని సోమవారం లోక్‌సభలో ఓ ప్రశ్నకు బదులిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు మరి. సామాన్యుల దగ్గర్నుంచి ముక్కుపిండి వసూలు చేసే బ్యాంకర్లు.. వేల కోట్లను ఎగవేసినా ఏండ్ల తరబడి కిమ్మనకుండా ఉండిపోతుండటం.. రైటాఫ్‌ల పేరిట ఖాతా పుస్తకాలను క్లియర్ చేసుకుంటుండటం.. అటు పాలనాపరంగా, ఇటు చట్టాలు-వ్యవస్థల్లోని లోపాలను ఎత్తిచూపిస్తున్నాయి.

## ఒక్క ఏడాదే రూ.2.36 లక్షల కోట్లు

2018-19 ఆర్థిక సంవత్సరంలో గరిష్ఠంగా రూ.2,36,265 కోట్ల ఎన్‌పీఏలు రైటాఫ్ అయినట్టు మంత్రి సీతారామన్ చెప్పారు. అలాగే కనిష్ఠంగా 2014-15లో రూ.58,786 కోట్ల లోన్లు రైటాఫ్ జరిగినట్టు తెలిపారు. కాగా, గత ఆర్థిక సంవత్సరం (2023-24) రూ.1,70, 270 కోట్ల రైటాఫ్‌లు జరిగితే.. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) రూ.2,16,324 కోట్ల నిరర్థక ఆస్తులను రైటాఫ్ చేసినట్టు వివరించారు. అయితే రైటాఫ్ వల్ల రుణగ్రహీతకు లాభం జరిగినట్టు అనుకోవద్దని, తీసుకున్న అప్పు తిరిగి చెల్లించాల్సిందేనని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సదరు బాకీల వసూలుకు బ్యాం కులు రకరకాలుగా ప్రయత్నిస్తూనే ఉంటాయన్నారు. కోర్టుల్లో కేసులు వేయడం, డెట్ రికవరీ ట్రిబ్యునళ్లను ఆశ్రయించడం, దివాలా చట్టం కింద నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్స్‌కు వెళ్లడం, అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీలకు ఎన్‌పీఏలను అమ్మేయడం వంటివి చేస్తూంటాయని వివరించారు.

## ఆర్బీఐ డాటాలో..

గత ఏడాది డిసెంబర్ 31నాటికి షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల్లో 29 యూనిక్ బారోవర్ కంపెనీలున్నాయని, వీటన్నింటినీ ఎన్‌పీఏలుగానే వర్గీకరించారని, ఒక్కోటి రూ.1,000 కోట్లు, ఆపైనే బకాయిపడ్డాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గణాంకాలు చెప్తున్నాయి. ఈ 29 కంపెనీల మొండి బకాయిల విలువ రూ.61,027 కోట్లుగా ఉండటం గమనార్హం.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# రికార్డు స్థాయికి బంగారం.. ఒకే రోజు రూ.1300 పెరుగుదల

## దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ హైకి బంగారం, వెండి ధరలు

## తొలిసారి తులం పుత్తడి రూ.90,750గా నమోదు

## రూ.1,02,500 పలికిన కిలో వెండి

## ఒక్కరోజే రూ.1,300 చొప్పున పెరిగిన రేట్లు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ హై రికార్డులతో హోరెత్తించాయి. సోమవారం దేశీయ మార్కెట్‌లో అటు గోల్డ్, ఇటు సిల్వర్ రెండింటి రేట్లూ పరుగులు పెట్టాయి. ఏకంగా రూ.1,300 చొప్పున ఎగబాకి మునుపెన్నడూలేని స్థాయిల్లో స్థిరపడ్డాయి. అఖిల భారత సరఫా అసోసియేషన్ వివరాల ప్రకారం ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల పుత్తడి విలువ రూ.1,300 పుంజుకొని మొదటిసారి రూ.90వేల మార్కును దాటుతూ రూ.90,750గా నమోదైంది. దీంతో మునుపటి రూ.89,450 రికార్డు చెరిగిపోయినెట్టైంది. మరోవైపు వెండి ధరలూ దౌడు తీశాయి. కిలో ధర ఈ ఒక్కరోజే రూ.1,300 ఎగిసి రూ.1,02,500గా నమోదైంది. ఈ స్థాయికి వెండి ధర రావడం ఇదే తొలిసారి.

### హైదరాబాద్‌లో..

దేశ రాజధానిలో బంగారం మెరిసినా.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఆ వెలుగులు కనిపించలేదు. తులం పసిడి రూ.90వేల దిగువనే ఉన్నది. 24 క్యారెట్ గోల్డ్ రేటు రూ.89,560గా రికార్డైంది. అలాగే 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత లేదా ఆభరణాల బంగారం) పుత్తడి విలువ 10 గ్రాములు రూ.82,100గా నమోదైంది. మునుపటితో చూస్తే రూ.100 మేర ధరలు తగ్గుముఖం పట్టాయి.

# బిఆర్ఎస్వి నాయకుల ముందస్తు అరెస్ట్

చేర్యాల, అక్షిత ప్రతినిధి:




హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వ ఆంక్షలు వ్యతిరేకిస్తూ టిఆర్ఎస్వి తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా, మంగళవారం ఉదయం చేర్యాల మండలంలోని విద్యార్థి విభాగ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జింకల పర్వతాలు, బిఆర్ఎస్వి చేర్యాల పట్టణ అధ్యక్షుడు ఒగ్గు శ్రీశైలం మరియు బిఆర్ఎస్వి నాయకులు పుల్ల రవి కుమార్, పారం బాను, పొన్న కృష్ణ, మహేష్ మరియు బిఆర్ఎస్ యూత్ నాయకులు కిషోర్ తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



రామన్నపేట అక్షిత ప్రతినిధి

మండల కేంద్రంలో సుభాష్ సెంటర్లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్?రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ బీసీలకు 42% రిజర్వేషన్,రాజీవ్ యువ వికాసం పేరుతో 6000 కోట్లతో ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తు,ఎస్సీ వర్గీకరణ నివేదికను అసెంబ్లీలో ఆమోదానికి స?మ్మతం తెలిపినందుకు రాష్ట్ర ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ సింగల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి మండలయువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్ పూస నరసింహ గోదాస్ పృథ్వీరాజ్ వనం చంద్రశేఖర్ గుత్త నర్సిరెడ్డి ఆడపు నర్సిరెడ్డి గురుకుశివ మహమ్మద్ నాజర్ మొహమ్మద్ అక్రం ఆముద లక్ష్మణ్ కోట సుధాకర్ కేశవదాసు వెంకటేశం కొమ్ము శేఖర్ గొలుసుల ప్రసాద్ బషీర్ దౌల మార్కెట్ డైరెక్టర్లు వెంకటేశం సత్తయ్య గ్రామ శాఖ అధ్యక్షులు లింగారెడ్డి నరసింహ ఐలయ్య శ్రీనివాస్ రెడ్డి మొహమ్మద్ జానీ రిజ్వాన్ అజార్ లవణం తరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

రామన్నపేట అక్షిత ప్రతినిధి



మండల కేంద్రంలో సుభాష్ సెంటర్లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్?రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ బీసీలకు 42% రిజర్వేషన్,రాజీవ్ యువ వికాసం పేరుతో 6000 కోట్లతో ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తు,ఎస్సీ వర్గీకరణ నివేదికను అసెంబ్లీలో ఆమోదానికి స?మ్మతం తెలిపినందుకు రాష్ట్ర ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ సింగల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి మండలయువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్ పూస నరసింహ గోదాస్ పృథ్వీరాజ్ వనం చంద్రశేఖర్ గుత్త నర్సిరెడ్డి ఆడపు నర్సిరెడ్డి గురుకుశివ మహమ్మద్ నాజర్ మొహమ్మద్ అక్రం ఆముద లక్ష్మణ్ కోట సుధాకర్ కేశవదాసు వెంకటేశం కొమ్ము శేఖర్ గొలుసుల ప్రసాద్ బషీర్ దౌల మార్కెట్ డైరెక్టర్లు వెంకటేశం సత్తయ్య గ్రామ శాఖ అధ్యక్షులు లింగారెడ్డి నరసింహ ఐలయ్య శ్రీనివాస్ రెడ్డి మొహమ్మద్ జానీ రిజ్వాన్ అజార్ లవణం సాయి డేవిడ్ శేఖర్ తరులు పాల్గొన్నారు.

# కడదాకా కమ్యూనిస్టుగా బ్రతికిన నాయకుడు మునికుంట్ల ఎల్లయ్య

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

రామన్నపేట అక్షిత ప్రతినిధి

కడదాకా కమ్యూనిస్టుగా బ్రతికిన ఆదర్శ నాయకుడు మునుకుంట్ల ఎల్లయ్య అని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జిల్లెల పెంటయ్య అన్నారు. రామన్నపేట సిపిఎం సీనియర్ నాయకుడు మునుకుంట్ల ఎల్లయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా పట్టణ శాఖ ఆధ్వర్యంలో జోహార్లు అర్పించి ఎల్లయ్య సిపిఎం ఉద్యమ నిర్మాణంలో కీలక భూమిక పోషించి కందాల రంగారెడ్డి అనుచరుడిగా అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారు. గీత కార్మిక సంఘంలో గీత వృత్తి కోసం వృత్తిదారుల పరిరక్షణ కోసం పాటుపడినారు. చిన్నతనం నుండే కడవరకు విడవని నాయకుడు మణికుంట్ల ఎల్లయ్య అని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడడమే ఎల్లయ్యకు మనమిచ్చే ఘననివాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందుల హనుమంతు, నాయకులు గాదె నరేందర్ పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, బాండ్లపల్లి సత్యం, ఆముదం ఆంజనేయులు,బెడిద లచ్చయ్య, పల్లె సత్యం, రాసాల రమేష్, బావండ్లపల్లి అనిత,మునికుంట్ల రాణి, తరిగొప్పుల వెంకటరెడ్డి వేముల మల్లేశం,పబ్బు స్వామి, అప్పం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# దర్జాగా రోడ్డు కబ్జా

## కూల్చిన చోటే మళ్ళీ కట్టారు రాత్రికి రాత్రి నిర్మాణం అధికారుల మిలాఖత్

మేడ్చల్, అక్షిత బ్యూరో :

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో ప్రభుత్వ భూములు కాపాటంలో రెవెన్యూ అధికారులు విఫ్లమై పోతున్నారని విమర్శలు బలంగా. వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ భూములు హారతి కర్పూరంలా కరిగి పోతున్నాయి,ప్రభుత్వ భుమైనా,ప్రజా ప్రయోజన స్థలమౌనా కబ్జాదారులు వదలడంలేదు, రహదారులను సైతం ఆక్రమించి అక్రమనిర్మాణాలు చేపడుతున్నారంటే కబ్జాదారుల తీరు ఏపాటిదో ఇట్టే అర్థమవుతుంది,దుండిగల్ మండల పరిధిలోని సర్వే నంబర్ 120 డాక్టర్ బస్తి వీకర్ సెక్షన్ కాలనీలో రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడితే స్థానికుల ఫిర్యాదు మేరకు గతంలో కూల్చివేశారు,కూల్చిన చోటే రాత్రి కి రాత్రి రెండు రూములు,ఒక ప్రహరీ గోడ నిర్మించిన రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడడంలేదు,కాసులకు కక్కుర్తి పడుతున్న రెవెన్యూ అధికారులు పరోక్షంగా కబ్జాదారులు సహకరిస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు...కాలనీ వాసులు

రోడ్డును ఆక్రమించి అక్రమనిర్మాణాలు చేపడుతున్న విషయాన్ని గతంలో అధికారుల దృష్టికి తీసుకువెల్లగా, ఫిర్యాదుల ఆధారంగా స్పందించిన రెవెన్యూ అధికారులు నిర్మాణాలను పూర్తిగా నేలమట్టం చేశారు,కూల్చిన చోట రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతున్న విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెల్లామని పట్టించుకోవడంలేదంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు,అధికారుల నిర్లక్ష్యంతోనే గత ఐదు నెలల నుండి అక్రమనిర్మాణాలు జోరుగా సాగుతున్నాయంటూ విమర్శలు వినిపిస్తున్నాయి ...ఏది ఏమైనా ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన దానికి అధికారులు చర్యలు చేపట్టేలా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు..





# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

చేర్యాల, అక్షిత ప్రతినిధి:




చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామంలో కొన్ని రోజుల క్రితం శాంతి భద్రతల సమస్యలు తలెత్తినందున కేసు నమోదు చేయడం జరిగింది. ఈ విషయంలో గ్రామంలో కేసుకు సంబంధించిన ఇరు వర్గాల వారిని పిలిపించి గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని, మంగళవారం స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించిన చేర్యాల సీఐ ఎల్. శ్రీను, ఎస్ఐ నిరేష్ లు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చట్టాన్ని చేతిలోకి తీసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కౌన్సిలింగ్ పూర్తయిన ఇరు వర్గాల వారిని స్థానిక తహసిల్దార్ వద్ద బైండ్ ఓవర్ చేయడం జరిగిందని సీఐ తెలిపారు.

# పదవ తరగతి పరీక్షలో వెల్జాల్ పాఠశాల టాప్ ర్యాంక్ సాధించాలి

### కన్న తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు జన్మనిచ్చిన

### – మాజీ డిప్యూటీ సర్పంచ్ ఎంఏ అజీజ్

కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :

కన్న తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు జన్మనిచ్చిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని తలకొండపల్లి ఎంఈఓ చంప్లా నాయక్ వెల్జల్ మాజీ డిప్యూటీ సర్పంచ్ ఎంఏ అజీజ్ అన్నారు తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో అనివ్యల్ డే %డ% కల్చరల్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తలకొండ పల్లి,ఎంఈఓ చంప్లా నాయక్ మాట్లాడుతూ విదార్థులు ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలి గొప్ప విజయాలను సాధించి చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తేవాలని సూచించారు. మరియు విశ్రాంత గజిటేడ్ ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్రావు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకొని ఇదే పాఠశాలలో మొదటి ఉద్యోగం చేసి మరియు పదవి విరమణ కూడా ఇదే పాఠశాలలో చేయడం ఒక మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోతుంది అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,జడ్పీ మాజీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్,మాజీ ఎంపీటీసీ లు శ్రీనివాస మూర్తి, అంబాజి,మార్కెట్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ అజీజ్, బి నర్సింలు,రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్,నాయకులు , పి.అశోక్ వి. శేఖర్ రెడ్డి ,పాఠశాల ప్రదానోపాద్యులు నసీం సుల్తాన్,కేశవులు,శేఖర్,ఆదర్శ రావు,పరమేశ్,, కల్పన,చంద్రకళ,ఆసియా, ఉమామహేశ్వర,రిటైడ్ జిహెచ్ఎం శ్యామ్ సుందర్ రావు, హెచ్ఎం అంజయ్య, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికొక పోలీస్ అధికారుల నియామకం

శాలిగౌరారం, మార్చి 18 అక్షిత న్యూస్ :

గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి జిల్లా ఎస్పి ఆదేశానుసారం శాలిగౌరారం మండలం లోని అన్ని గ్రామాలకు పోలీస్ అధికారులను నియమించినట్లు శాలిగౌరారం ఎస్ ఐ డి. సైదులు తెలిపారు.కె. వెంకటయ్య (ఊట్కూరు),టి. సతీష్ (బండమీదిగూడెం),జె. శ్రీనివాసులు (అడ్లూర్),పి. సైదులు (శాలిగౌరారం),ఎ. మౌనిక (తిరుమలరాయినిగూడెం),సయ్యద్ నజీరుద్దీన్ ( నూలగడ్డ కొత్తపల్లి ),బి. విక్రమ్ ( భైరవునిబండ),వి. సతీష్ ( అంబారిపేట,తుడిమిడి),బి. లక్ష్మణ్ ( చిత్తలూరు),టి. దేవేందర్ (ఆకారం),వి. నాగయ్య (పెర్క కొండారం),వి. సతీష్ కుమార్ ( వల్లాల ),టి. శ్రీనివాస్ (జాలోనిగూడెం), ఎం.రమేష్ (మాదారం),ఎల్. రవినాయక్ ( తక్కళ్లపహాడ్), జె. శ్రీనివాస్ (శాలిలింగోటం, రామగిరి),జె. లింగయ్య ( వంగమర్తి),ఎం. సునీత (ఇటుకులపహాడ్),ఎం. జానయ్య ( ఉప్పలంచ ),వి. నర్సింహా (మనిమద్దె),జి. మనోహర్ ( గురజాల),ఎన్. సునీల్ (రామాంజపురం) ప్రజలు గ్రామ పోలీస్ అధికారులకు తమ సమస్యలు చెప్పుకొని పరిష్కరించుకోవొచ్చునని ఎస్ఐ సైదులు తెలిపారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

రామన్నపేట అక్షిత ప్రతినిధి




మండలంలో బిఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేష్ అన్నారు. మంగళవారం మండలంలోని పోలీస్ స్టేషన్ నుండి వారు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేత ధోరణిని అవలంబిస్తుందని ప్రజాస్వామ్యంలో ఇది ఎంత మాత్రం సమంజసం కాదని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రభుత్వ ఆంక్షలను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్వి తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా తెల్లవారుజామున నుండి మండలంలో నాయకులను ముందస్తుగా అరెస్ట్ లు సిగ్గుచేటు అన్నారు. విద్యార్థుల హక్కులను కాల రాస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీ మీద కక్ష పూర్వకంగా వ్యవహరిస్తునది అని రాష్ట్రములో కనీసం విద్యా శాఖ మంత్రిని నియమించే పరిస్థితి లేదని దాని వలన పర్యవేక్షణ లేక విద్యా వ్యవస్థ గాడి తప్పిందని, గురుకుల స్కూల్స్ లో ఈ 15 నెలల కాలం లోనే దాదాపుగా 90 మంది విద్యార్థులు చనిపోయిన కనీసం పరామర్శించని ఈ ముఖ్యమంత్రికి ఆ పాపం తగులుతుంది అని అన్నారు. శాంతిభద్రత పేరుతో అక్రమ అరెస్టులను చేయడం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనం అని అన్నారు. ఈ అరెస్టులను ప్రజాస్వామిక వాదులు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలని కోరుతున్నామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ గోరిగే నరసింహ కొమ్మయ్య గూడెం గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు బుర్ర శ్రీశైలం మోటి నరేష్ గుజ్జల సంజీవరెడ్డి యూత్ అధ్యక్షులు నల్ల సైదులు అంబాల అశోక్ పండుగ వెంకన్న నరసింహ లు వున్నారు.

# క్రమశిక్షణతో కూడిన చదువు ఉన్నతమైన మార్గానికి బాట

### – చదువు ద్వారానే మీ భవిష్యత్తు మారుతుంది

### . – జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ జి ఇందిర

నాంపల్లి, అక్షిత న్యూస్:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ జి ఇందిర పాల్గొన్నారు. అనంతరం ఆమె విద్యార్థిని,విద్యార్థులను ఉద్దేశించి. మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య భవిష్యత్తులో బంగారు. బాటగా ఉంటుంది. విద్యార్థులు ఎప్పుడూ చదువు విస్మరించవద్దు చదువు మీ తలరాతను మారుస్తుంది. టెన్త్ క్లాస్ విద్యార్థిని విద్యార్థులు నాంపల్లి మండలానికి మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థిని విద్యార్థులను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్. ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ ను తరలించవద్దని ఎంపీ చామలకు వినతి



చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో ఉన్న సబ్ పోస్ట్ ఆఫీస్ ను ఇతర ప్రాంతానికి తరలించే నిర్ణయాన్ని విరమించాలని కోరుతూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ముస్త్యాల గ్రామస్తులతోపాటు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈరి భూమయ్య లు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముస్త్యాల సబ్ పోస్ట్ కార్యాలయం సుమారు 50 ఏళ్లుగా చుట్టుపక్కల గ్రామాలకు ఆనేక సేవల తో పాటు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, వివిధ రకాల ఆసరా పింఛన్లు అందిస్తూ ఈ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్, ప్రైమరీ పాఠశాలలు మరియు మోడల్ స్కూల్, ప్రభుత్వ ఆసుపత్రి తదితర కార్యాలయాలకు పోస్టల్ సేవలు అందిస్తుందని తెలిపారు. ఇన్నిరకాల సేవలు అందిస్తున్న పోస్ట్ ఆఫీస్ ను తరలిస్తే ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# 100 కోట్ల ఖరీదైన ఇల్లు



ఈ మధ్య సినిమాలు బాగా తగ్గించింది అగ్ర కథానాయిక నయనతార. ప్రస్తుతానికైతే కుటుంబం కోసమే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నది. దాదాపు 15ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాల్లో నయనతార భాగమైంది. ముఖ్యంగా మహిళా ప్రధాన కథాంశాలతో ప్రేక్షకులకు చేరువైంది. ఈ క్రమంలో తన సమకాలీన కథానాయికల కంటే నయనతార భారీ మొత్తంలో డబ్బును ఆర్జించిందని చెబుతారు. తాజాగా ఆమె 100కోట్లతో చెన్నైలో ఓ విలాసవంతమైన గృహాన్ని కొనుగోలు చేసింది. చెన్నైలో ప్రముఖులు ఉండే పోయెస్ గార్డెన్‌లో భర్త విఘ్నేష్ శివన్‌తో కలిసి ఆమె ఈ ప్రాపర్టీ కొనుగోలు చేసిందని తెలిసింది. దాదాపు మూడంతస్తులు ఉన్న ఈ భవనంలో మొదటి ఫ్లోర్ మొత్తం స్టూడియో కోసం కేటాయించారట. మిగతా రెండు ఫ్లోర్‌లలో అధునాతన సౌకర్యాలతో విలాసవంతంగా ఇంటిని సిద్ధం చేశారట. ఇంటీరియర్ డిజైన్స్‌కే పెద్ద మొత్తంలో వెచ్చించారని తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ ఇంటికి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.





# మాట్లాడే స్కూటర్ కథ

'ఓ వాహనానికి ప్రాణం, భావోద్వేగాలు ఉంటే ఎలా ఉంటుందనే ఆలోచన నుంచే ఈ కథ పుట్టింది. మనలాగే ఆలోచించగలిగే ఓ స్కూటర్ నేపథ్యంలో కథ నడుస్తుంది' అని చెప్పారు సుప్రీత్‌కృష్ణ. ఆయన దర్శకత్వంలో హర్ష రోషన్, కార్తికేయ, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోదాటి ప్రధాన పాత్రల్లో నటించిన 'టుక్ టుక్' చిత్రం ఈ నెల 21న విడుదలకానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సుప్రీత్‌కృష్ణ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ చిత్ర విశేషాలు తెలియజేశారు. చిత్తూరు నేపథ్యంలో 90స్ నుంచి 20 దశకం వరకు కథ నడుస్తుందని, ముగ్గురు టీనేజ్ అబ్బాయిల దగ్గరకు టుక్ టుక్ అనే వెహికల్ ఎందుకు వచ్చింది? దానితో వారికి ఎలాంటి బాండ్ ఏర్పడిందన్నది కథలో ఆసక్తికరంగా ఉంటుందని సుప్రీత్‌కృష్ణ తెలిపారు. మనం ఏ ప్రశ్న అడిగినా స్కూటర్ తనదైన శైలిలో సమాధానం చెబుతుందని, మ్యాజికల్, ఫాంటసీ అంశాలతో ప్రేక్షకులకు థ్రిల్‌ని పంచుతుందని, ఈ సినిమాకు సీక్వెల్ కూడా చేసే ఆలోచన ఉందని ఆయన చెప్పారు.



# డివోషనల్ థ్రిల్లర్ 'షణ్ముఖ'

ఆది సాయికుమార్, అవికాగోర్ జంటగా నటిస్తున్న డివోషనల్ థ్రిల్లర్ 'షణ్ముఖ'. షణ్ముగం సాప్పని దర్శకుడు. ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకురానుంది. ఆదివారం నిర్వహించిన ప్రీరిలీజ్ వేడుకను ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చాలా మంది టైటిల్ పాజిటివ్‌గా ఉందని చెప్పారని, ప్రేక్షకులకు విభిన్న కథా చిత్రాన్ని చూసిన అనుభూతిని మిగుల్చుతుందని హీరో ఆది సాయికుమార్ తెలిపారు. తన డ్రీమ్ ప్రాజెక్ట్ ఇదని, ఫ్యామిలీ అంతా కలిసి చూసే డివోషనల్ థ్రిల్లర్‌గా మెప్పిస్తుందని, రవి బస్రూర్ సంగీతం హైలైట్‌గా నిలుస్తుందని దర్శకుడు షణ్ముగం సాప్పని అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, నిర్మాతలు: తులసీరామ్, షణ్ముగం, రమేష్ యాదవ్, దర్శకత్వం: షణ్ముగం సాప్పని.

# వేసవిలో వినోదాల జల్లు



ఇటీవల విడుదలైన 'కోర్ట్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు ప్రియదర్శి. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకుడు. శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 18న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇంటిల్లిపాదినీ కడుపుబ్బా నవ్వించే చిత్రమిదని, ఆద్యంతం చక్కటి హాస్యంతో మెప్పిస్తుందని, ఇటీవల విడుదలైన టీజర్‌లో సారంగపాణి ప్రపంచాన్ని ఆవిష్కరించామని నిర్మాత పేర్కొన్నారు. వేసవిలో వినోదాల జల్లులా ప్రేక్షకుల్ని మెప్పించే చిత్రమిదని దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలిపారు. రూప కొడువాయూర్, నరేష్ విజయకృష్ణ, తనికెళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వివేక్‌సాగర్, రచన-దర్శకత్వం: మోహనకృష్ణ ఇంద్రగంటి.

# పూరి చిత్రానికి గ్రీన్‌సిగ్నల్

కెరీర్ ఆరంభం నుంచి వినూత్న కథాంశాలను ఎంచుకొంటూ విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్నారు తమిళ అగ్ర నటుడు విజయ్ సేతుపతి. గత ఏడాది 'మహారాజా' చిత్రంలో ఆయన అభినయానికి సర్వత్రా ప్రశంసలు దక్కాయి. తాజా సమాచారం ప్రకారం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఆయన ఓ చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. పూరి చెప్పిన కాన్సెప్ట్‌లోని కొత్తదనం, తన పాత్రను డిజైన్ చేసిన విధానం నచ్చడంతో విజయ్ సేతుపతి ఈ సినిమాకు వెంటనే అంగీకరించారని చెబుతున్నారు. కథ బాగా ఇంప్రెస్ చేయడంతో వెంటనే ఈ సినిమాను పట్టాలెక్కించాలని ఆయన పూరి జగన్నాథ్‌ను కోరినట్లు వార్తలొస్తున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడుతుందని సమాచారం. ప్రస్తుతం విజయ్ సేతుపతి 'ట్రెయిన్' అనే చిత్రంతో పాటు పాండిరాజ్ దర్శకత్వంలో కూడా ఓ సినిమా చేస్తున్నారు.



# 20ఏండ్ల పాటు గుర్తుండిపోతుంది

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా విజయశాంతి కీలక పాత్రలో నటిస్తున్న చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకుడు. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాతలు. సోమవారం టీజర్‌ను విడుదల చేశారు. ఐపీఎస్ ఆఫీసర్ విజయశాంతి విధి నిర్వహణలో నేరస్థులను ఎదుర్కొనే సన్నివేశాలతో టీజర్ ఆరంభమైంది. వైజాగ్‌లో నేరాలను నియంత్రించడంలో పోలీసులు విఫలమవడంతో అర్జున్ రంగ ప్రవేశం చేస్తాడు. ఈ నేపథ్యంలో టీజర్ ఆసక్తికరంగా సాగింది. చాలా రోజుల తర్వాత పవర్‌ఫుల్ యాక్షన్ ఘట్టాల్లో భాగమయ్యే అవకాశం దక్కిందని, ఆ సన్నివేశాలన్నీ సహజంగా అనిపిస్తాయని, తన అభిమానులకు ఫుల్‌మీల్స్‌లాంటి సినిమా ఇదని విజయశాంతి చెప్పారు.



# సిరిపురంలో గ్రామ పంచాయతీ వాటర్ ప్లాంటును మరమ్మత్తు చేయాలి

**ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు**

**ప్రత్యేక అధికారులు చొరవ చూపాలి**

**వాటర్ ప్లాంటు ముందు సిపిఎం ధర్నా**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

సిరిపురం గ్రామపంచాయతీ పరిధిలో ఏడవ వార్డులో ఉన్న ఉన్న మంచినీటి వాటర్ ప్లాంట్ ను వెంటనే మరమ్మత్తు చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బల్గురి అంజయ్య డిమాండ్ చేశారు. వాటర్ ప్లాంట్ ముందు వార్డు ప్రజలతో ధర్నా నిర్వహించి అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజల దాహర్తిని తీర్చడానికి గ్రామ పంచాయతి పరిధిలో ఉన్న వాటర్ ప్లాంట్ రిపేర్ కావడంతో గ్రామ ప్రజలు తాగు నీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇతర వాటర్ ప్లాంట్లల్లో నిత్యం డబ్బులు వెచ్చించి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు.గ్రామాల్లో పంచాయతీ పాలక వర్గాలు లేక ప్రజా పాలన పడకేసిందని ప్రజల సమస్యలు పట్టించుకునేవారే కరువయ్యారన్నారు.అదే విదంగా వెలిమినేడు, పెద్దకాపర్తి గ్రామాలకు బిటి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు.మండల వ్యాప్త ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో 23 నుండి జరగబోయే ప్రజా చైతన్య పాదయాత్రలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపిటీసీ బడుగు రమేష్,ఏరియా శాఖ కార్యదర్శులు దోమలపల్లి నర్సింహ, మోటే స్వామి, ఎండి అక్బర్,సిల్వరు మురళి,బొడ్డుపల్లి యాదమ్మ,దోమలపల్లి పారిజాత,బాలమ్మ అవనగంటి ధనమ్మ , ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు పిల్లలు అనాధలవటం చాలా బాధాకరం

**-దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు**

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**



తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో దపంతులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని 4 గురు పిల్లలను అనాధలను చేయడం ఎంతో బాధని కలిగించిందని . ఎన్ని అప్పులు ఉన్న శనికి ఆవేశంతో మాత్రం ఆత్మ హత్య చేసుకొని పిల్లలను ఒంటరి చేయడం సరైన నిర్ణయం కాదు దయజేసి ఎవరైనా సరే పిల్లలను దృష్టిలో పెట్టుకొని కష్టాలను ఎదురుకొని ముందుకు సాగాలి అని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను దగ్గరికి తీసుకొని కన్నిరు కార్చారు పిల్లలకు ఎల్లవేళలా తోడు ఉంటారని వాళ్ళ కుటంబానికి ప్రభుత్వం తరుపున డబుల్ బెడ్ రూమ్, మరియి పిల్లల చదువులపై ఎప్పటికి అప్పుడు తోడు నిలిస్తానని ఆర్థిక సహాయం అందించారు.

# అంగన్వాడి టీచర్స్‌ల సమస్యలు పరిష్కరించాలి..

**కలెక్టర్ కార్యాలయం ముందు వంట**

**వార్పు ధర్నాకు దిగిన అంగన్వాడి టీచర్లు..**

**అంగన్వాడి టీచర్ల ధర్నాకు వెళ్లకుండా సి ఐ టి యు నాయకుల**

**ను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు**

**మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు**

**అంగన్వాడి టీచర్స్..**

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సి ఐ టి యు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 48 గంటల వంట వార్పు కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమాని కి దుండిగల్, బాచుపల్లి సెక్టర్ నుండి అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ భారీగా తరలి వెళ్లారు. వివిధ సెక్టార్ల నుండి వచ్చిన అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్లతో ధర్నాలో పాల్గొని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి అంగన్వాడీ టీచర్స్ సమస్యలపై వినతిపత్రం అందజేశారు..

**అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ డిమాండ్...**

వేతనాలు ప్రతినెల ఒకటో తేదీన చెల్లించాలి. ఐ సి డి ఎస్ ను నిర్వర్యం చేసే పీఎం శ్రీ పథకం మొబైల్ అంగన్వాడి సెంటర్స్ ను రద్దు చేయాలి కేంద్రం తెచ్చిన నూతన జాతీయ విద్య విధానం చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయరాదు. అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్కు కోర్టు తీర్పులు యాక్టివిటీ వర్తింపు పర్మినెంట్ చేయాలి..కాంగ్రెస్ మేనిఫెస్టో పొందుపరిచిన 18000 రూపాయల వేతనం పిఎఫ్ సౌకర్యం కల్పించాలి.మినీ టీచర్స్కు పది నెలల బకాయి వేతనాలు చెల్లించాలి హెల్పర్లను నియమించాలి మంత్రి సీతక్క గారి హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ కొత్త జీవో ఇవ్వాలి . ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ అమలు చేయాలి ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలో సమానంగా ఒక్క పూట బడి మే నెల అంతా టీచర్స్కు హెల్పర్ కు ఇద్దరికీ సెలవులు నిర్ణయం చేయాలి వినతిపత్రంలో అందజేసిన 23 డిమాండ్స్ ను పరిష్కారం చేయాలని. ప్రభుత్వం అంగన్వాడి హెల్పర్స్ ల సమస్యలు పరిష్కరించాలని. కోరుతున్నాం.. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు వివిధ సెక్టర్ల అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు...



# ఏప్రిల్ 15 వరకు సాగర్ నీరందించాలి

## అసెంబ్లీలో గొంతెత్తిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ మార్చి 18 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ పరిధిలో జరగనున్న, జరిగే పనులకు నిధులు కేటాయించాలని, సమస్యల, అభివృద్దిపై రాష్ట్ర శాసనసభలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం గళం విప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ ఈరోజు ఇక్కడ నిల్చునే ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు పేరు పేరున పాదాభివందనాలు తెలిపారు. నియోజకవర్గ సమస్యలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూమిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అదనపు భవన నిర్మాణం దాదాపు 80 శాతం పూర్తయిందని మిగిలిన పనులు కూడా వేగవంతంగా పూర్తయ్యేందుకు నిధులు విడుదల చేసి సహకరించాలని కోరారు.దామరచర్ల మండల పరిసరాలలో గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు మండల కేంద్రం లో 50 పడకల ఆసుపత్రి నిర్మించాలని అన్నారు. మిర్యాలగూడ ఆసియా ఖండంలోనే అత్యధిక రైస్ మిల్స్ ఉన్న పారిశ్రామిక నియోజకవర్గంలోని పట్టణానికి, పరిశ్రమలకు వేరు వేరుగా కరెంట్ సప్లై చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గ పరిసరాలలో అత్యధికంగా గిరిజన తండాలు ఉన్నాయని వారందరికీ ప్రత్యేక ఇండ్లను మంజూరు చేసి వారికి అండగా ఉండాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టులోని పొలాలకు నీరు అందక రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, పంట చేతికి రాలేదని ఏప్రిల్ 15 వరకు సాగర్ నీటిని విడుదల చేయాలని కోరారు. దామరచర్ల, అడవీదేవులపల్లి మండలాల పరిసరాలలో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న రైతులకు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టాలు ఇచ్చారు. ఇప్పటివరకు మళ్లీ వారిని ఎవరు పట్టించుకోలేదని అక్కడే వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్న రైతులకు భూమాత ప్రాజెక్ట్ ద్వారా పట్టాలు అందజేయాలని కోరారు.దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పరిసరాల్లో నదులు ఉన్నప్పటికీ అక్కడి ప్రజలు త్రాగు నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య మరింత అధికం అయ్యేలా ఉంది వారికి త్రాగు నీటిని అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు.మిర్యాలగూడ పట్టణంలోని రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా ఎస్డిఎఫ్ ఫండ్స్ మంజూరు చేయాలని కోరారు.అంతేకాదు దామరచర్ల వాడపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ప్రసిద్ధి దేవాలయాలు ఉన్నాయని రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంతోమంది భక్తులు ఆ దేవాలయాలను సందర్శించుకునేదుకు వస్తుంటారు దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన 4 ఎత్తిపోతల పథకాలు త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. ఆర్ అండ్ బి లింక్ రోడ్స్ ఏర్పాటు చేయడంతో పాటు మంజూరయిన నాలుగు నూతన ఫ్లైఓవర్స్ నిర్మాణ పనులను వేగవంతంగా ప్రారంభించాలని కోరారు.అలాగే వాడపల్లి , గణేష్ పాడ్ ల మధ్య బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. అదేవిధంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇళ్లు లు , భూములు, కోల్పోయిన గ్రామస్థులకు, రైతులకు ఆర్ అండ్ ఆర్ బాధితులకు త్వరగా ఉద్యోగాల పత్రాలు అందజేయాలని కోరారు.

# ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి





**ప్రజా సమస్యలపై జరిగే సిపిఎం పాదయాత్రలో ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లల పెంటయ్య**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి రోజుకు కూలి 500 రూపాయలు చెల్లింలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రామన్నపేట పట్టణ కేంద్రంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి అనంతరం మండల ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రజా చైతన్య పాదయాత్ర గోడ పత్రిక ఉపాధి కూలీలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వామపక్షాల పోరాట ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ఒక వ్యక్తికి కనీసం 200రోజులు పని కల్పించాలని. పని ప్రదేశాల్లో కనీస వసతులైన టెంటు, మంచినీరు, ప్రథమ చికిత్స వైద్య సదుపాయాలు కల్పించడంలేదన్నారు.వడదెబ్బతో మరణించిన కూలీలకు ఎక్సగ్రేషియా అందివవ్వాలన్నారు. మండలంలో ప్రజాసమస్యలపై జరిగే సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రలో ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, టౌన్ కార్యదర్శి మునికుంట్ల లెనిన్,నాయకులు ఎర్ర రవీందర్,శానగొండ వెంకటేశ్వర్లు,వేముల మల్లేష్, పబ్బు స్వామి, శానగొండ రాము, పల్లె సత్యం, కునూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**





గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారితోపాటు, వారికి పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అందువల్ల ప్రతి గర్భిణీ ఆరోగ్యవంతమైన పిల్లల్ని ప్రసవించేందుకు పండ్లు, పాలు, కూరగాయలు, ఆకుకూరలు, మాంసాహారం వంటి మాంసకృత్తులు, ప్రోటీన్లు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం, మూఢనమ్మకాలు, అవగాహన లోపం, తదితర కారణాల వల్ల జిల్లాలో శిశు మరణాలు సంభవిస్తున్నాయని, ఇకపై శిశు మరణాలు సంభవించకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలు, వారి తల్లిదండ్రులు, అత్తమామలు దృష్టి సారిస్తే ఇవి తగ్గిపోతాయని తెలిపారు. మంగళ వారం ఆమె చందంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు.అంగన్వాడి కేంద్రంలో సౌకర్యాలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకి ఇస్తున్న పౌష్టికాహారం, తదితర వివరాలను , రిజిస్టర్ లను పరిశీలించారు. ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని? పిల్లలు ఎంతమంది ఉన్నారని? అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాలింతలు, గర్భిణీ స్త్రీలతో ఆమె మాట్లాడుతూ నవ మాసాలు మోసి పుట్టిన పిల్లలు చనిపోతే ఆ తల్లితో పాటు, కుటుంబానికి ఎంతో వేదన మిగులుతుందని, అందువల్ల అలా జరగకుండా మంచి ఆహారం తీసుకున్నట్లయితే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. శిశు మరణాలను నివారించడం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, మహిళలు పౌష్టికాహారము,ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై ఈనెల 28 న మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ మేళాకు హాజరు కావాలని ఆమె కోరారు.గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారంతో పాటు ,క్రమం తప్పకుండా ఆస్పత్రులకు వెళ్లాలని పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో లింగ నిర్ధారణ పరీక్ష చేయించుకోవద్దని, ఒకవేళ ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్ష చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారి ,సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి అందరు విధులకు హాజరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మందుల స్టాక్ రిజిస్టర్ తదితర వివరాలు అన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించడమే కాక ,ఆసుపత్రి ని తిరిగి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని తనిఖీ చేశారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
# తెలంగాణ దిక్సూచి
బుధవారం, 19 మార్చి 2025 పేజీలు : 8

## లక్ష్య సాధనకు పట్టుదలే కీలకం



వార్త 8లో

# రబీ ధాన్యం సేకరణకు సన్నద్ధమవ్వాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





## క్లాస్మేట్ కుటుంబానికి అండగా నిలిచిన నేలకొండపల్లి హైస్కూల్ మిత్రులు

వార్త 8లో



## ఎదులాపురం మున్సిపాలిటీ నూతన కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

వార్త 8లో



వార్త

## 67 వసంతాల సంబరం

ఘనంగా ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం

తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్

67 వసంతాల వార్శికోత్సవం

# నల్గొండ బైపాస్ పనులు వేగవంతం చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో



## యువత ఉపాధికి రాజీవ్ యువ వికాసం

వార్త 8లో

# రబీ ధాన్యం సేకరణకు సన్నద్ధమవ్వాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

2024 -25 రబీ ధాన్యం మార్కెట్ కు రానున్న నేపథ్యంలో రబీ ధాన్యం సేకరణకు పౌరసరఫరాలు, వ్యవసాయ అనుబంధ శాఖలు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. రబీ ధాన్యం సేకరణ, మద్దతు ధర పై దాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు ఉద్దేశించి శనివారం ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ రబీలో వరి పంటకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రేడ్ ఏ రకానికి 2320/- రూపాయలు, సాధారణ రకానికి 2,300/- రూపాయల మద్దతు ధరను ప్రకటించాయని, అంతేకాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాల్ కు 500 /-రూపాయలు బోనస్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం రబీలో జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 5 వేల హెక్టార్లు సాగయ్యిందని, 12 లక్షల 14449 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం జిల్లాలో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. మార్కెట్ కు 11 లక్షల 26021 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందని, ఇందులో మిల్లర్లు 5,68,152 మెట్రిక్ టన్నులు ,సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా 5,57,869 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ లో 2 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో 2,10,000 మెట్రిక్ టన్నులు దొడ్డు ధాన్యం, 74,3 టన్నులు సన్న ధాన్యాన్ని కొన్నట్లు తెలిపారు.కాగా గత రబీలో జిల్లాలో 3 లక్షల 7018 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ రబీ లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకుగాను జిల్లావ్యాప్తంగా 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో 304 కేంద్రాలు దొడ్డు ధాన్యం కొనుగోలుకు, 71 కేంద్రాలు సన్నధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేస్తామని, మార్కెట్ కు వచ్చే ధాన్యం ఆధారంగా కొనుగోలు కేంద్రాలను పెంచడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.రబీ ధాన్యం కొనుగోలుకు కోటి 39 లక్షల 46,725 గన్ని బ్యాగులు అవసరం అవుతాయని కలెక్టర్ తెలిపారు.గత ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో గుర్తించిన లోపాలన్నింటిని రబీ ధాన్యం సేకరణ సందర్భంగా సరిచేసుకోవాలని ఆమె చెప్పారు. వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాలు ,డిఆర్డిఏ, తూనికలు కొలతలు ,అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఎవరి పని వారు నిర్వర్తించాలని, ఎక్కడ తప్పులకు అవకాశం ఇవ్వకూడదని, ధాన్యం కొనుగోలులో ఏవైనా తప్పులు చేసిన, లేదా అందుబాటులో లేకున్నా ఇబ్బందులు సృష్టించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులతో పాటు, సంబంధిత శాఖల సిబ్బంది ఎల్లప్పుడూ దాన్యం కొనుగోలు కేంద్రాలలో సిద్ధంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏదైనా ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవకతవకలు జరిగినట్లు లేదా నిర్లక్ష్యం వహించినట్లు తెలిస్తే ఆ సెంటర్ ను తీసివేయడం జరుగుతుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు తో పాటు, అన్ని శాఖల అధికారులు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన వివరాలన్నింటిని ఒకేలా ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ధాన్యం కొనుగోలుకై అన్ని కేంద్రాల వద్ద కాలిపర్స్ తో పాటు, ధాన్యం శుభ్రపరిచే యంత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి పత్రికలలో వచ్చే వార్తలకు సంబంధిత కొనుగోలు కేంద్రం ఇంచార్జిలే వివరణ ఇవ్వాల్సి ఉంటుందని , ధాన్యం కొనుగోలుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ ఎస్ పాకెట్లతో పాటు, మందులు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని తూర్పార బట్టే యంత్రాలు, అలాగే గన్ని బ్యాగులు, క్యాలిపర్లు ,తూకం కొలిచే యంత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ధాన్యం కొనుగోలు తర్వాత వెంటనే ఓపిఎంఎస్ ఎంట్రీ చేయాలని, ధాన్యం కొనుగోలు చేసే సమయంలోనే రైతుల నుండి పాస్ బుక్ ,ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ కు సంబంధించిన వివరాలన్నిటిని తీసుకోవాలన్నారు. రైతులు ధాన్యం తేమశాతం 17 శాతానికి మించకుండా ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసినందుకు 14117 టార్పాలిన్లను అందుబాటులో ఉంచడం జరిగిందని, 200 క్యాలిపర్లు, 253 తూకం కొలిచే యంత్రాలు ఉన్నాయని , జిల్లాలో 146 రైస్ మిల్లులు ఉండగా ,6.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసే సామర్థ్యం ఈ రైస్ మిల్లులకు ఉందని వెల్లడించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఐదుగురు సిబ్బందితో పాటు, అవసరమైన ఫ్లెక్సీ బ్యానర్, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రచార సామాగ్రి, హమాలి అన్నింటిని సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి జిల్లాకు ధాన్యం రాకుండా చెక్ పోస్ట్ ల ఏర్పాటు తోపాటు, ఇంటర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే రైతులు ,కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సంప్రదించేందుకుగాను గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని ,ఈ సెల్ లో ఏర్పాటుచేసిన 9963407064 నంబర్ కు వారి సమస్యలను తెలియజేయవచ్చుని ఆమె వెల్లడించారు.రబీ ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వద్దని, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన తూ.చా తప్పకుండా పాటించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిసిఓ పత్య నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, ఆర్డీవో, లీగల్ మెట్రాలజీ అధికారులు తదితరులు వారి శాఖల ద్వారా నిర్వర్తించే విధులపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రబీ ధాన్యం మద్దతు ధర, ధాన్యం సేకరణ పై రూపొందించిన గోడ పత్రికను, కరపత్రాలను విడుదల చేశార. ఈ సమావేశానికి జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది హాజరయ్యారు.



# నల్గొండ బైపాస్ పనులు వేగవంతం చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు నల్గొండ బైపాస్ జాతీయ రహదారి 565 కు సంబంధించి అవార్డు పాస్ చేయడం, పనుల ప్రారంభం వంటివి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె తన ఛాంబర్ లో నేషనల్ హైవే 565 నల్గొండ బైపాస్ పై జాతీయ రహదారుల సంస్థ అధికారులు,ఆర్ అండ్ బి అధికారులు, రెవెన్యూ అధికారులతో సమావేశమయ్యారు. ఈ రోడ్డుకు సంబంధించి అవార్డు పాస్ చేసేందుకు గాను ముందుగా పత్రికలో నోటిఫికేషన్ విడుదల చేయటం, అలాగే మార్కెట్ ధర నిర్ధారణ, వివరాలన్నింటిని ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయడం పూర్తి చేయాలని సూచించారు. బైపాస్ సందర్భంగా స్ట్రక్చర్లు, ఇతర నిర్మాణాలపై ఆమె సమీక్షించారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జాతీయ రహదారుల సంస్థ విశ్రాంత భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్య నారాయణ ,జాతీయ రహదారుల సంస్థ ఎస్ ఈ ధర్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేంద్రప్రసాద్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# 20న బిఆర్ఎస్ ముఖ్యుల సమావేశం

## కేటీఆర్ రాక

## సంకేపల్లి రఘునందన్ రెడ్డి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ ముఖ్యుల సమావేశం ఈనెల 20 న సూర్యాపేటలో జరగనుందనితిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి అన్నారు. మంగళ వారం స్థానికంగా జరిగిన బిఆర్ఎస్శ్రేణుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ ఈనెల 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నియోజకవర్గ స్థాయి సమావేశం జరగనుందని, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరుకానున్నట్లు అయన చెప్పారు. ఏప్రిల్ 27న వరంగల్ లో బిఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం కేటీఆర్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. తొలుత సూర్యాపేట మీటింగ్ కి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్,జిల్లా నాయకులు దూపటి రవీందర్ గౌడ్,నరోత్తం రెడ్డి, పి ఏ సీఎస్ వైస్ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి,షకీల్ పాషా, రవీందర్,మొడేపు సురేందర్, యాకుబ్ నాయక్,బర్ల ఎంకన్న, కందుకూరి బాబు,కోటగిరి నరేష్,దయా యాదవ్లి,నాగరాజు, మల్లయ్య,రమేష్,భూతం రవి, దేవా,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# 67 వసంతాల సంబరం

## ఘనంగా ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం

## తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్

## 67 వసంతాల వార్శికోత్సవం

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :**

పాఠశాల 67 వసంబంల వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల అనుతరజ్ఞులు, అంకితభావం గల ఉపాధ్యాయులతో బోధన జరుగుతుంది. ఈ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల, నట్స్, స్టడీ మెటీరియా యూనిఫాం, మధ్యాహ్నభోజనం, అందిస్తూ, ఉన్నాల్ విద్యా ప్రగతిని సాధిస్తూ, ఉత్తమ ఫలితలతో ముందుకు సాగుతోన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు చరవ తీసుకొని వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏల్సజు చామంతి నరేష్ స్కూల్ అభివృద్ధికి గాను పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ తమవంతుగా కృషి చేయాలని అన్నారు విద్యార్థుల అభివృద్ధితో పాటు వారు ఉన్నత చదువులలో అత్యధిక మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు పేరు తీసుకురావడానికి కష్టపడి చదివి త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి తిరుమలగిరి ఉన్నత పాఠశాలను జిల్లా




యొక్క ప్రారంభం, ప్రస్థానాలను, గురించి సంక్షిప్తంగా చెప్పుకో వడం సందర్భ చిరంగా ఉంటుంది. ఆధారా లను బట్టి ఈ పాఠశాల 1937 సం11లో ఉర్దూమీడియంలో ఆరంభించబడి, కాలక్రమేణాం తెలుగు మీడియం పాఠశాలగా స్థిర పడింది 1958 సం౹౹ము నుండి ఒక్కో తరగతి అప్గ్రేడ్ చేయబడుతూ, హెచ్ఎస్ సి ఏర్పాటు చేయుడు జరిగింది ఆతర్వాత ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి 10౦2లో భాగంగా ఎస్ ఎస్ సి కుదించబడింది. 1969 సం11 నుండి ఎస్ ఎస్ సిగా ప్రారంభమైంది. భౌగళికంగా ఈ పాఠశాల సర్వేనెం : 386 లో, 5, 760 – చ మిమీ ల విస్తీర్ణంలో ఉంది. “ఇంతింతై, వటుడింతై అన్న చందంగా, దినదిన ప్రవర్ధమానమగుచూ, అధునాతనమైన వస, సౌకర్యాలతో, ఒకు కదుల ఎకారభవనం, ఆడిటోరియం, విశాలమైన క్రీడామైదానం, లాంజ్ లైబ్రరి, మినరల్ వాటర్ ప్లాంట్, గుచ్చని చెట్ల మధ్య అన్ని రకాల పరియాలలో అలలారుతుంది. ఆంగ్లా మధ్యమంలో కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానంతో మీరంపై స్థాయిలోనే గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీగే రచయిత అభినయ శ్రీనివాస్ హాజరై విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి లక్ష్యసాధన చేయాలని అన్నారు. మండల విద్యాధికారి ఐ. శాంతయ్య విద్యార్థులకు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాల అధిరోహించాలని దీవించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి పరీక్షలు మంచిగా రాయాలని ఆశీర్వదించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి ఉమ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినారు. వార్డ్ మాజీ కౌన్సిలర్ చిర్రబోయిన హనుమంతు విద్యార్థులకు ప్లేట్స్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష సంబరాలు

## –ఉపాధ్యాయుడు నరేందర్ సేవలు అభినందనీయం

## – డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ అధ్వర్యంలో మంగళవారం నాడు తెలుగు భాష సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ సర్ పాల్గొన్నారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, కిచెన్ షెడ్, స్పోర్ట్స్ గ్రౌండ్ మొదలగు వాటిని పరిశీలించి చాలా బాగున్నాయని అన్నారు ఈ సందర్భంగా పాఠశాలలోని 6,7,8 తరగతులకు పద్యపఠన పోటీలు, బుర్రకథ పోటీలు, ధారాళంగా చదివే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు..తెలుగు ఉపాధ్యాయులు నరేందర్ సుమారు 7 వేల రూపాయల విలువైన మెమొంటోలు,పరీక్ష ప్యాడ్స్, వాటర్ బాటిల్స్, 300 మంది పిల్లలకు కన్సోలేషన్ బహుమతులను డిప్యూటీ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందచేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను, సృజనాత్మకతను ప్రదర్శించి, తెలుగు భాష పట్ల ఉన్న ఆసక్తిని అభినందించారు. పద్యపఠన విభాగంలో 50 పద్యాలు, బుర్రకథ ప్రదర్శన, ధారాళంగా చదివే పోటీల్లో ఒక నిమిషానికి 50 నుండి 150 పదాల వరకు చదివారని అభినందించారు,విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ పోటీలు నిర్వహించి విజేతలకు, విద్యార్థులందరికీ బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న తెలుగుఉపాధ్యాయుడు నరేందర్ ను అభినందిస్తూ , పిల్లల అబివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నందుకు ప్రశంసించారు.తెలుగు భాష అభివృద్ధి కోసం మనందరం కృషి చేయాలని,తెలుగు భాష అమ్మ భాష అని, మాతృ భాషలో ఉన్న గొప్పతనం అందరూ తెల్సుకోవాలి అని అన్నారు,తెలుగు ఉపాద్యాయులు నరేందర్ మాట్లాడుతూ.ముందుగా మాకు పూర్తిగా ప్రోత్సాహం అందిస్తూ, మా వెన్నంటి ఉండి, నిరంతరం విద్యార్థుల అబివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ కు ధన్యవాదములు తెలిపారు పిల్లలందరూ చాలా ఉత్సాహంగా అన్నీ పోటీలలో పాల్గొని ఈ



కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు,విద్యార్థులు అందరూ ఒకరితో ఒకరు పోటిపడి నేర్చుకున్నారని, ఈ పోటీల వల్ల చాలా మంది పిల్లల్లో చదవాలనే ప్రేరణ, కొత్త విషయాలను అభ్యసించాలనే ఉత్సాహం, పద్యాలు అభ్యసించాలనే కోరిక కలిగింది.అని తెలిపారు. పిల్లలలో ఈ విధమైన పోటీతత్వం పెరగడం అనేది.తెలుగు భాష ఉపాధ్యాయుడుగా నాకు ఎంతో సంతోషదాయకం అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఇంఛార్జి శివ ప్రకాష్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినీ విద్యార్థు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**వరంగల్,అక్షిత బ్యూరో:**

సి ఇ ఓ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి తో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలోజిల్లా స్థాయి పొలిటికల్ పార్టీ ప్రతినిధుల తో సమీక్ష నిర్వహించడం జరిగింది ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నియోజక వర్గాల వారీగా ఎలక్టోరల్ డ్రాఫ్ట్ మొత్తం ఓటర్లు 771139, కాగా అందులో అడిషన్స్ 3777 డెలిశాన్స్ 2092 ఉన్నాయని ఫైనల్ ఎలెక్టోరల్ ఓటర్లు 772824 ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ అనేది నిరంతర ప్రక్రియ అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫామ్ 6ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఫామ్ 7 ద్వారా ప్రస్తుతమున్న ఓటరు జాబితాలో ప్రతిపాదిత పేరును చేర్చడం మరియు తొలగించడం కొరకు అభ్యంతరాలకు సంబంధించిన వివరాలను పొందుపరిచి నట్లుయితే వారిని పేరును ఓటరు లిస్ట్ నుండి తొలగించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి,ఎలక్షన్ డి. టి రంజిత్, కాంగ్రెస్ నుండి ఈవి శ్రీనివాసరావు, బిజెపి నుండి హరి శంకర్, టిడిపి నుండి కె శ్యామ్, ఏఐఎంఐఎం నుండి సయ్యద్ ఫిరోజోల్లా, బీఎస్పీ నుండి జె అనిల్ కుమార్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి...!





## అంగన్వాడీ కేంద్రం పర్యవేక్షణ...!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!

**జనగామ, :అక్షిత ప్రతినిధి:**

మంగళవారం, జనగామ మండలంలోని మరిగడి గ్రామ పంచాయతీలోని ఎంపీపీఎస్ పాఠశాల పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లలకు అందించే ఆహారాన్ని పరిశీలించి, చిన్నారులకు అందించే ఆహారం పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలతో శుచిరుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అలాగే వంట పాత్రలను తనిఖీ చేసి, కేంద్రంలోనూ, ఆహారం వండే వంట పాత్రల విషయంలో పరిశుభ్రతను పాటించాలని పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చిన గుడ్ల నాణ్యతను పర్యవేక్షించి, కొలత ప్రకారంగా గుడ్లు ఉండే విధంగా సరిచూసుకోవాలని, ప్రతిరోజూ చిన్నారులకు సక్రమంగా అందించాలన్నారు. అదే విధంగా పిల్లలతో కాసేపు సరదాగా గడిపారు. కేంద్రం ద్వారా వారికి నేర్పిస్తున్న విద్యా బోధనలు, రైమ్స్ ను కలెక్టర్ ఆలకించారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట జీసీడీఓ గౌసియా బేగం, సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తించండి

## అసెంబ్లీ సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టాలి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పడం జరిగింది ప్రభుత్వం వచ్చి కూడా సంవత్సరం దాటినది ఇప్పటికీ అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరికొంతమంది రోడ్డుమీద అడ్డా కూలీలుగా మారారని ఈ అసెంబ్లీ సమావేశంలోనే బిల్లు ప్రవేశపెట్టి ఉద్యమకారులను ఆదుకోవాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు తెలంగాణ రాష్ట్రం అంటేనే త్యాగాలు పోరాటాలు అలాంటి పోరాటాలు చేసి అనేకమంది బలిదానాలు చేసి ఉద్యమకారులు జైలు జీవితాలను గడిపి కేసులు మీద వేసుకొని నష్టపోయారని వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# జిల్లా స్థాయి మ్యాథమెటిక్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన మేడి సాక్షి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన మేడి కృష్ణ రేవతిల కుమార్తె మేడి సాక్షి జిల్లా స్థాయి ర్యాంకు అందుకుంటున్న సందర్భంగా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా బెస్ట్



అవార్డు అందుకున్న మేడి సాక్షి మేడి కృష్ణ ఆంధ్రజ్యోతి కూతురు మేడి సాక్షిత సంస్థాన్ నిర్వహించిన మ్యాథమెటిక్స్ పరీక్షలో జిల్లాస్థాయి ఉత్తమ ర్యాంకు సాధించిన సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఫౌండేషన్ పెద్దల చేతుల మీదుగా ఫౌండేషన్ పెద్దల చేతుల వీధిగా అవార్డు అందుకుంటున్న దృశ్యం.. చిన్నారి సాక్షి ది పలువురు ప్రముఖులు అభినందించారు.

# సురక్షిత గ్రామం పై అవగాహన సదస్సు

**జవహర్ నగర్ అక్షిత ప్రతినిధి**

జవహర్ నగర్ గో ఇండియా ట్రస్ట్ వారు సురక్షిత గ్రామం అవగాహన సదస్సు నిర్వహించారు ఉచితంగా 250 మంది పిల్లలకు 100 మంది తల్లిదండ్రులకు కామిక్ బుక్స్ అందజేశారు మరియు సింక్రోని అనే సాఫ్ట్వేర్ కంపెనీ నుండి సావిత్రి మరియు 30 మంది ఉద్యోగులు పాల్గొని వారి సేవలు అందజేశారు ప్రస్తుతం బాల్యవివాహాలు బాల కార్మికులు మానవ అక్రమ రవాణా ప్రేమ ప్రలోభాలతో మిస్సింగ్ కేసులు కిడ్నాప్ కేసులు గంజాయి ఇతర అలవాట్లకు లోనవ్వడం అవయవ దోపిడి పోక్స్ కేసులు గృహహింస కేసులు సైబర్ నేరాలు నమోదవుతున్నాయని తెలిపారు వీటిని నిర్మూలనకు కృషి చేయాలని కోరారు బాల్యవివాహాలు



మానవ అక్రమ రవాణా లేని గ్రామాలే సురక్షిత గ్రామాలన్నారు ఆపత్కాలంలో 100 1098 18004198588 కు ఫిర్యాదు చేయాలని సూచించారు మాజీ మేయర్ మేకల కావ్య మాజీ కార్పొరేటర్ రాజశేఖర్ నాయకులు అబ్రహం కిరణ్ రీణ నవీన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు తల్లిదండ్రులు అందరూ జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# 21న జరిగే బొడ్రాయి వార్షికోత్సవాన్ని పట్టణ ప్రజలు విజయవంతం చేయాలి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

21న జరిగే కోదాడ నాభిశీల శీతల మాత బొడ్రాయి ఏడవ వార్షికోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమాల్లో పట్టణ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పలువురు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పున ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో ఏడవ వార్షికోత్సవ ప్రచార రథాన్ని బొడ్రాయి వద్ద వారు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. బొడ్రాయి పున ప్రతిష్ట జరిగిన నాటి నుండి కోదాడ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలన్నారు. పట్టణ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాల తో తరలివచ్చి జలాభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి బొడ్రాయి వార్షికోత్సవం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ, పున ప్రతిష్ట కమిటీసభ్యులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారమే ధ్యేయంగా శ్రీరామ్ నగర్ కాలనీలో కార్పొరేటర్ పాదయాత్ర....

## - ఫుడ్ స్టాల్స్, పిజి హాస్టల్స్ లలో ఏఎంహెచ్ ఓ తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేసిన కార్పొరేటర్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ బీ బ్లాక్, సీ బ్లాక్ లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిక్షరించేందుకు కాలనీలో ఏఎంహెచ్ ఓ డాక్టర్ .శ్రీకాంత్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ రెడ్డి, తదితర జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పాదయాత్ర చేపట్టామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ముఖ్యంగా కాలనీలో రహదారులపై నీరు నిలువకుండా సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మిగిలి ఉన్న రోడ్డు నిర్మాణం చేయాలని, కాలనీలో ఎత్తైన ప్రాంతాలకు మంచీనీరు లోప్రెషర్ సమస్య ఉందని, వంగిపోయిన విద్యుత్ స్తంభాలను ఆధునీకరించాలని వీధి దీపాల ఏర్పాటు రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించి కంచే ఏర్పాటు చేయడం, పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలు కార్పొరేటర్ దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు అన్ని విభాగాల అధికారులతో చర్చించి సమస్యలను వెంటనే పరిక్షరించాలని అదేశించారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిక్షరిస్తానని తెలిపారు. కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిక్షరం కోసమే కాలనీల్లో పాదయాత్ర చేస్తున్నానని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న పిజి హాస్టల్స్, సూపర్ మార్కెట్స్, రెస్టారెంట్స్ లను డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తో, జిహెచ్ఎంసీ సంబంధిత వివిధ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. హైజినిక్ మరియు పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు, సెక్రటరీ క్రాంతి కుమార్, గోపాల్ యాదవ్, సీ బ్లాక్ జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్తా, జైపాల్ రెడ్డి, పివిఎన్ చారీ, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ శివ కుమార్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకులు

## -రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సమాజ మనుగడ లో ప్రధాన భూమిక పోషిస్తున్న వ్యవసాయ రంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారు అని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద కనకబండి సీతారాములు అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల 3వ మహాసభ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ నేటి పాలకులు కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతుల సంక్షేమాన్ని విస్మరించడం ఆందోళన కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నప్పటికీ వ్యవసాయ ఉత్పత్తులతో మనిషి బ్రతుకుతున్నప్పటికీ పాలకులు మాత్రం రైతుల వ్యవసాయంపై పట్టింపు లేదన్నారు. పైగా ఆరుగాలం కష్టించి పండించిన పంటలను మధ్య దళారులు వ్యాపారులు సిండికేట్ అయి దోచుకుంటున్న పండిన పంటలకు సరైన ధర రాక తెచ్చుకున్న అప్పులు తీరక అనేక అవస్థలు పడుతున్న రైతుల గోసలు ప్రభుత్వాలకు పట్టడం లేదన్నారు. రైతుల భూములను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి తమ నైజాన్ని తేటతెల్లం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న సన్న కారు రైతుల వ్యవసాయానికి ప్రోత్సాహకాలు ప్రకటించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు సబ్సిడీలు మాఫీలు ఇస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో రైతుల ఆర్థిక సంక్షోభంలో కోరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటూ రైతు కుటుంబాలు దిక్కులేని పరిస్థితిలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో చెప్పినట్లు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి అని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేయాలి అని రైతులందరికీ రైతు భరోసా రైతు బోనస్ ఇవ్వాలని. 55 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పింఛన్లు అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కమిటీ నీ ఎన్నుకున్నారు రైతు సంఘం మండల అధ్యక్షుడు గా కనకబండి సీతారాములు కార్యదర్శి గా పాల్తియ శ్రీనివాస్ మండల కమిటీ గా 11 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిడికంటి వేంకటరెడ్డి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బానోతు రాముకోటి సిపిఐ మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు కౌన్సిల్ సభ్యులు కుంచం భిక్షం చిర్ర ప్రసాద్ చావా గణపతి వల్లలా కృష్ణ పొలంపల్లి నారాయణ భూక్యా రాములు వేంకటేశ్వరరావు వేంకటేశ్వర్లు బాలిన కృష్ణంరాజు చిలివేరు రేణుబాబు మేకల పుల్లయ్య ముత్యాల వేంకటేశ్వర్లు బాలేబోయిన వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీవర్గీకరణ,బీసీ రిజర్వేషన్ బిల్లును శాసనసభ లో ఆమోదింపజేసిన వారందరికీ ధన్యవాదాలు

## -బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



నాలుగు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతున్న నేపథ్యంలో ఈరోజు శాసనసభ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తో పాటు బీసీ రిజర్వేషన్ ను ఆమోదింపజేయడం పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఇది చరిత్రలోనే నిలిచిపోయే ఘట్టం అని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ సూచనల మేరకు బిల్లును శాసనసభ లో ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన చెప్పారు. బిల్లును ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మంత్రి వర్గం అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు..

# ఖమ్మం లో కథాచంద్రిక పుస్తకావిష్కరణ

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్ఎస్సీ కాలనీ నందు బాల రచయిత్రి కొల్లిచంద్రిక రాసిన కథల సంపుటి "కథా చంద్రిక" పుస్తకావిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కవి రచయిత విద్యావేత్త జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వ శ్రీనివాసరావు మాట్లాడుతూ కథలంటే మన జీవితం లోంచి చూసినవి విన్నవి గమనించినవి రాయడమే అన్నారు. కథలు నైతిక విలువలు నేర్పుతాయని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతాయని బాల్యదశలోనే కథలు చదవటం కాక రాస్తున్న చంద్రికను అందుకు ప్రేరణ కలిగించిన బాల సాహితీవేత్త కొండ్రు బ్రహ్మం ని అభినందించారు. మరొక ముఖ్య అతిథి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నారి చంద్రికను ఐదువేల రూపాయలతో సత్కరించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ హాస్టల్లో ఉంటూ ఇంత మంచి పుస్తకాన్ని రచించడం పట్ల చిన్నారి చంద్రికను అభినందించారు. భవిష్యత్తులో మరింత గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చంద్రిక రాసినా కథలు పుస్తక రూపంలోకి రావడానికి సహకరించిన ప్రోత్సహించిన కొండ్రు బ్రహ్మం ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్తలు గద్దపాటి శ్రీనివాస్ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు వసతి గృహ సంక్షేమ అధికారులు ఎన్. విజయ జి వరలక్ష్మి ఎం విజయలక్ష్మి ఉపాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య రాచమల్ల ఉపేందర్ షఫీ ఎలమద్ది వెంకటేశ్వర్లు హెచ్ఎం రాజేంద్రప్రసాద్ పుస్తక ప్రోత్సాహకులు ప్రేరణ కలిగించిన కొండ్రు బ్రహ్మం పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి...!

## పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (144) సెక్షన్ అమలు...!!

## జిల్లాలో మొత్తం (41) పరీక్ష కేంద్రాల ఏర్పాటు...!!!

## పది వార్షిక పరీక్షలకు మొత్తం (6238) మంది విద్యార్థుల హాజరు...!!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**




జిల్లాలో పదవ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (పింకేశ్ కుమార్), డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెంటల్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (41) సెంటర్లలో బాలురు (2996), బాలికలు (3242) లతో కలిపి మొత్తం (6238) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. అలాగే ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున (41) సిట్టింగ్ స్క్వాడ్ లు, (41) చీఫ్ సూపరింటెండెంట్ లు, (41) డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఒక ఆశా ఉంటారని, ఫ్లయింగ్ స్క్వాడ్ లు రెండు బృందాలుగా, ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున, ఆ ఆరుగురిలో ఇద్దరు రెవెన్యూ నుంచి, ఇద్దరు విద్యా శాఖ నుంచి, ఇద్దరు పోలీసులు ఉంటారన్నారు. మూడు రూట్లలో ముగ్గురు రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన ఆయా రూట్లలో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు, ఔషధాలు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్ లు సరిపడా అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎవరికీ కూడా మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతి లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను, ఓఎంఆర్ షీట్ ల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని, పరీక్ష పూర్తయిన తర్వాత సంబంధిత జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ నిర్దేశిత ప్రాంతాలకు పోస్టల్ అధికారులు చేరవేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తమ సందేహాల నివృత్తికి 6304062768 కంట్రోల్ రూం నంబర్ లో సంప్రదించాలని కోరారు. అలాగే ఈ కంట్రోల్ రూం నంబర్ బ్యానర్ ను ప్రతి పరీక్ష కేంద్రం గేటుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, జీసీడీఓ గౌసియా బేగం, ఏఎంఓ శ్రీనివాస్, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి





**అక్షిత, తిరుమలగిరి (సాగర్):**

తిరుమలగిరి సాగర్ :విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల పరిధిలో ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనమంచిలి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనమంచిలి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప ,గొప్ప లక్ష్యాలను ఎంచుకొని గొప్ప, గొప్ప విజయాలు సాధించి అమ్మా, నాన్నల ఆశయాలను నెరవేర్చాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈనెల 21 నుండి జరిగే 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకుని పాఠశాలకు కన్నా తల్లీ తండ్రిలకు మంచి పేరు తేవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురి ఎంతగానో ఆకర్షించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అమృత్తయ్య జోర్జ్ లక్ష్మీరామ్ ,సాయిబాబా రాము, సరోజినీ దేవి, గౌసియా అనిత ,శైలజ, వినయ్ కుమార్ భాను, కుమారస్వామి ,సిఆర్పి నాగయ్య, అటెండర్ జానీ పాషా విద్యార్థులు పాల్గొన్నారు....

# బీఆర్ఎస్వి నేతల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికం

**బీఆర్ఎస్వి జిల్లాకో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి**

ఆలేరు అక్షిత ప్రతినిధి మార్చి 18 :

ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రభుత్వ ఆంక్షలను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్వి తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా తెల్లవారుజామున నుండి మండలంలో విద్యార్థి విభాగం నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి ఆత్మకూర్ ఎం పోలీస్ స్టేషన్ కి తరలించిన సందర్భంగా బీఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల హక్కులను కాల రాస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీ మీద కక్ష పూర్వకంగా వ్యవహారిస్తునది అని రాష్ట్రములో కనీసం విద్యా శాఖ మంత్రిని నియమించే పరిస్థితి లేదని దాని వలన పర్యవేక్షణ లేక విద్యా వ్యవస్థ గాడి తప్పిందని, గురుకుల స్కూల్స్ లో ఈ 15 నెలల కాలం లోనే దాదాపుగా 90 మంది విద్యార్థులు చనిపోయిన కనీసం పరామర్శించని ఈ ముఖ్యమంత్రికి ఆ పాపం తగులుతుంది అని అన్నారు. అరెస్ట్ అయినా వారిలో ఆత్మకూర్ (ఎం) బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి మహేష్ తదితరులు ఉన్నారు.



# దివ్యాంగు విద్యార్థులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ...!





## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అలీంకో సంస్థ కార్పొరేషన్ సహకారంతో, జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న (66) మంది దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకారణాలను వారికి అందించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, దానిలో భాగంగానే ఈ సహాయ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, గురువులు వారిని ఆదర్శంగా తీర్చిదిద్ది, ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, అలింకో సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి కి అభినందనల వెల్లువ..

## పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇన్చార్జి రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మొన్న జరిగిన కరీంనగర్–నిజామాబాద్ –మెదక్–ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపొందిన శాసన మండలి సభ్యులు చిన్నమైల్ అంజిరెడ్డి ని, వారి సతీమణి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ని రామచంద్రపురం లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి ప్రజలు మద్దతు గణనీయంగా పెరుగుతుందని, అందుకు నిదర్శనం మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డి గారు, కొమరయ్య గారు గెలుపెనని అన్నారు, రాష్ట్రంలో ప్రజాసమస్యలపై గళం విప్పేందుకు మరో రెండు గొంతుకలు కలిసాయన్నారు, అంజిరెడ్డి ఎప్పుడు పోరాటయోదులేనని, యువత తరపున పోరాటం చేసి వారికి రావల్సిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు రాంరెడ్డి, భోపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సీతారామరాజు, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# స్వేచ్ఛ గా ఎసెస్సీ పరీక్ష రాయండి సామాగ్రి పంపిణీ చేసిన సేవ సొసైటీ




**వరంగల్, అక్షిత బ్యూరో:**

మంగళవారం సేవా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో దేశాయిపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ఖిలా వరంగల్ లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి చదువుకుంటూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం అవుతున్న రెండు పాఠశాలలు విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సిడబ్ల్యూసి చైర్మన్ మండల పరశురాములు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చదువుపైనే దృష్టి సారించి జీవిత లక్ష్యాలను ఎంచుకోవాలని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు, ఎలాంటి దురలవాట్లకు లోనవకుండా ఉండాలని అలాగే పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులందరికి పరీక్ష సామాగ్రిని అందజేసినందుకు సంస్థ సభ్యులందరిని అభినందించారు విశిష్ట అతిథిగా హాజరైన సామాజిక వేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ విద్యార్థులందరికి 10వ తరగతి అనేది చివరి దశ అని తరువాత కళాశాల వెళ్లి పై చదువులను చదువుకోవాలన్న పదవ తరగతి వార్షిక పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించడం చాలా అవసరం అని అన్నారు.. అనంతరం ముఖ్య అతిదులు మంథల పరశు రాములు పాలడుగుల సురేందర్ చేతుల మీదుగా విద్యార్థులందరికి పరీక్ష సామాగ్రిని అందజేశారు. పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రతి దాతలకు సంస్థ ఉపాధ్యక్షుడు గండి ఆనందం, ప్రధాన కార్యదర్శి



ఐత ఉషా భాస్కర్, కోశాధికారి దూలం సందీప్, ధన్యవాదాలు తెలిపారు.. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చక్రపాణి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సమ్మయ్య. జీవన్, శైలజ, పిఈటి నిశాంత్ ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుడు శైలేంద్ర కుమార్, శోభా రాణీ వెంకట రమణ తిరుపతి వెంకట్ రెడ్డి దేవేందర్ రెడ్డి సత్తార్, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు..

# క్లాస్మేట్ కుటుంబానికి అండగా నిలిచిన నేలకొండపల్లి హైస్కూల్ మిత్రులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన హోం గార్డు గంట నరేష్ (40) గత నెలలో సాగర్ కాల్వలో పడి మృతి చెందారు. గంట నరేష్ తో పాటు నేలకొండపల్లి ప్రభుత్వ హైస్కూల్లో చదివిన మిత్రుల బృందం వారి కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయం తీసుకొని క్లాస్ మిత్రులందరి నుండి వసూలు చేసిన 56 వేల రూపాయలు వాటి పిల్లల పేరు మీద ఫిక్సడ్ డిపాజిట్ చేసి వారి పిల్లల భవిష్యత్తు కు భరోసాగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఫిక్సడ్ డిపాజిట్ బాండ్ ని వాళ్ళ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గంట నరేష్ మిత్రులు కాశీబోయిన శ్రీనివాస్ రామావరపు నాగరాజు దేవరశెట్టి మురళి మాగం ఉపేందర్(కళ్యాణ్ ) వెలగపూడి శేఖర్ సయ్యద్ ఖాసిం పాల్గొన్నారు. కుటుంబ బంధాలకే విలువ ఇవ్వని ఈ రోజుల్లో తమతో పాటు కలిసి చదువుకున్న మిత్రుడు అకాల మృతితో ఆ కుటుంబానికి వారి పిల్లలకు ఆర్థికంగా భరోసా కల్పించిన నరేష్ క్లాస్మేట్స్ పలువురికి ఆదర్శంగా నిలిచారు.

# ఎదులాపురం మున్సిపాలిటీ నూతన కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**- కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన భైరు హరినాథ్ బాబు, భూక్య సురేష్ నాయక్**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆళ్ళ శ్రీనివాస రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం రూరల్ మండలం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ కందుకూరు వెంకట నారాయణ గోనె భుజంగ రెడ్డి నాగర్జునపు ప్రద్యుమ్న చారి తోట చిన్న వెంకట రెడ్డి కిషోర్ హరి యాకోబు నగేష్ మల్లయ్య సంగయ్య వెంకటేష్ శ్రీను వెంకట రాములు శేష్ రెడ్డి గౌస్ సాయి తదితర మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా లో పలు సమస్యలపై సీఎం రేవంత్ ని కలిసిన టీజెఎస్ నేత గోపగాని శంకరరావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాకు సంబందించిన పలు సమస్యలు సాగు నీటి ప్రాజెక్టులు వలస ఆదివాసీలకు కుల దృవీకరణ పత్రాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తో పాటు తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకరరావు ఉన్నారు.



# లక్ష్య సాధనకు పట్టుదలే కీలకం

## ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి

**శాలిగౌరారం మార్చి 18 అక్షిత న్యూస్ :**

విద్యార్థులు లక్ష్య సాధన సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల,ఆత్మసైర్థ్యం కీలకమని శాలిగౌరారం ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి అన్నారు. మంగళవారం శాలిగౌరారం మండలంలోని వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్, శాలిగౌరారంలోని కెజిబివి, అడ్లూర్, అకారం, వల్లాల జడ్పి స్కూల్లో, జెఎంజె, గీతాంజలి హైస్కూళ్లలో చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యం లో 270 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నులు, స్కేళ్లు ఫాండేషన్ ఛైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ పంపిణి చేశారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీడీఓ జ్యోతి లక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొదట ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఎన్ని అవంతరాలు వచ్చిన ఆదిగమించి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. చిత్ర ఫౌండేషన్ ఛైర్మెన్ రామకృష్ణ గౌడ్ సమాజ సేవకు అంకితమవుతూ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో వల్లాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, కెజిబివి ఇంచార్జ్ ఎస్ ఓ నాగరాణి, గీతాంజలి స్కూల్ క రస్పాండెంట్ దొంతూరి పరమేష్, జెఎంజె స్కూల్ ప్రిన్సిపాల్ వెంగళి జానయ్య,లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ ప్రసిడెంట్ డెంకల సత్యనారాయణ, మెంబర్ కప్పల శ్రీకాంత్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేష్ గౌడ్,సీనియర్ నాయకులు చామల జైపాల్ రెడ్డి,తీరుపారి మల్లేష్ యాదవ్, జమ్ము అశోక్, కర్నాటి కృష్ణ, అయితగోని శ్రవణ్, ఉపాధ్యాయులు చిత్తలూరి సత్యనారాయణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధికి రాజీవ్ యువ వికాసం

## బీసీ సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతిశ్రీకాంత్ గౌడ్

**హైదరా బాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిరుద్యోగ యువతకు వినూత్న పథకాలు ప్రవేశపెట్టాలని చేస్తున్న కృషిలో భాగంగా "రాజీవ్ యువ వికాసం" అనే వినూత్న కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చిందని బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మంగళవారం నాడు గాంధీ భవన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాస్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ పథకం క్రింద నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ రుణం మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్ నెంబర్, పాస్పోర్ట్ ఫోటో మొబైల్ నెంబర్లు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది అని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం యువ వికాసానికి మార్చి 17 నుండి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 6 నుండి 30 వరకు లబ్ధిదారుల ఎంపిక యూనిట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. క్యాటగిరి-1 లో లక్ష వరకు రుణం 80% రాయితీ, క్యాటగిరి రెండులో రెండు లక్షల వరకు సహాయం 70% రాయితీ, మూడవ కేటగిరిలో మూడు లక్షల వరకు సహాయం 60 శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని శ్రీకాంత్ అన్నారు. పాలన ప్రక్షాళన పారదర్శకత తమ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులకే పథకాలు ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఆరంభించడం జరిగిందని. ప్రభుత్వం ఆదాయం తగ్గిన అప్పులు పెరిగిన ధైర్యంతో ముందడుగు వేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ యువత ఉపాధికి సన్నద్ధమైందని అన్నారు. గత ప్రభుత్వం యువతను పట్టించుకోకపోవడంతో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు జరిగిందని, అలా అంటే నష్టం జరగకూడదని తమ ప్రభుత్వం 6000 కోట్ల ప్రణాళికతో రాజీవ్ యువ వికాస్ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. 50 వేల నుంచి 4 లక్షల వరకు రాజీవ్ యువ వికాసం రుణాలు అందజేయడం జరుగుతుంది. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద 50 వేల నుంచి నాలుగు లక్షల మంజూరు కి దరఖాస్తులు ప్రక్రియ ప్రారంభమైందని శ్రీకాంత్ అన్నారు. ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి నాలుగు నుంచి ఐదు వేల మందికి ఉపాధి కలిగించే అవకాశం ఉందని అన్నారు. ఏప్రిల్ 4 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు అప్లై చేసుకోవచ్చని ఏప్రిల్ 6 నుంచి 30 వరకు లబ్ధిదారుల ఎంపిక యూనిట్ల మందులు ఉంటుందని జూన్ 2న లబ్ధిదారుల జాబితా ప్రకటిస్తామని అన్నారు. నిజమైన నిరుద్యోగులకు ఈ పథకం అందాలనే లక్ష్యంతో ప్రజల పథకంగా దీనిని ముఖ్యమంత్రి పేర్కొన్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. యువ వికాస పథకాన్ని ఉపయోగించుకుని యువత ఉపాధి కల్పించుకోవాలని ఈ సందర్భంగా శ్రీకాంత్ కోరారు.

